తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల వనపర్తి | నారాయణపేట నాగర్ కర్నూల్

సోమవారం 05 జనవరి 2026 | పేజీలు : 12




# విచ్చల విడిగా.. బెల్ట్ షాపులు

- ఆటోలలో గ్రామాలకు మద్యం తరలింపు
- జిల్లాలో యథేచ్ఛగా మద్యం వ్యాపారం
- చెల్లా చెదురవుతున్న పల్లె కుటుంబాలు
- షరామామూలుగానే ఎమ్మార్పీ ఉల్లంఘనలు
- కంటి తుడుపుగా అధికారుల తనిఖీలు, చర్యలు

**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 04 (జనం సాక్షి)**

సంగారెడ్డి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో మద్యం ఏరులై పారుతోంది. విచ్చలవిడిగా గ్రామగ్రామాన బెల్ట్ షాపులు వెలిశాయి. ఇక్కడ అన్ని బ్రాండ్ల మద్యం దొరుకుతోంది. అంతే కాకుండా కర్ణాటక మద్యం కూడా దొరుకుతోంది. జిల్లా బార్డర్లలో కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దులు కలిగి ఉండడంతో అక్కడ అ రాష్ట్రాలకు సంబంధించిన మద్యం అమ్ముతున్నారని ఆయా గామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో అనధికారిక బెల్టుషాపులు పెట్టి మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరిస్తున్నప్పటికీ సంబంధిత ఎక్సైజ్ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో కూలికి వెళ్లిన పల్లె ప్రజలు కూడా సాయంత్రమైతే మద్యం బెల్ట్ షాపుల మద్దకు చేరుకుని నిషాలో మునిగి తేలుతున్నారు.

**విచ్చలవిడిగా మద్యం బెల్ట్ షాపులు..**

పట్నం, పల్లె అన్న తేడా లేదు. సమయం.. సందర్భం లేదు. బడి..గుడి ఏదైనా పట్టించుకోరు.. ఎమ్మార్పీనా అదేమిటి అంటారు. అడిగినంత ఇస్తాం.. అడ్డు చెప్పేవారెవ్వరు.. అంటూ జిల్లా లో మద్యం వ్యాపారులు రెచ్చి పోతున్నారు. గ్రామగ్రామాన సందుగొందికి సంబంధం లేకుండా బెల్ట్ దుకాణాలను ఏర్పాటు చేసి, అధిక ధరలకు మద్యం విక్రయాలు చేస్తున్నారు. వేసవికాలంలో అక్కడక్కడ తాగునీటి సమస్య కనిపిస్తుంది కాని.. మద్యం మాత్రం నిరంతరం అందుబాటులో ఉంది. జిల్లాలోని ప్రతి గ్రామంలో కనీసం 4 నుంచి 10 వరకు మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. పెద్ద పంచాయతీలలో ఇంకా ఎక్కువ బెల్ట్ షాపులు నడుస్తున్నట్లు సమాచారం.

**మద్యం షాపుల యాజమాన్యాల దోపీడీ..**

ఎమ్మార్పీ ధరలకు అమ్మాలని ప్రభుత్వం చెప్తున్నా... వాటినేవీ పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడం విమర్శలకు దారితీస్తోంది. ఊరికి దూరంగా షాపులు ఏర్పాటు చేసుకుని.. అందుబాటులో బెల్ట్ షాపులు ఏర్పాటు చేయించి .. ధరలు పెంచి అమ్ముతుండటంతో మందుబాబులు జేబులు గుల్ల చేసుకుంటున్నారు. సరే కొద్ది దూరమైనా వెళ్లి తాగుదామనుకుంటే.. సదరు బ్రాండ్ లేదని.... ఫలానా మాత్రమే ఉన్నాయని చెబుతున్న మిగతా 2లో..

# 2 ఏళ్లలో నారాయణపేట- కొడంగల్ ప్రాజెక్టు పూర్తి

- ఎకరానికి రూ.20 లక్షల చొప్పున నష్టపరిహారం
- మంత్రి వాకిటి శ్రీహరి




**నారాయణపేట జిల్లా బ్యూరో జనవరి 04 (జనం సాక్షి)**

మక్తల్ -నారాయణపేట -కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్ట్ రెండేళ్లలో పూర్తి చేస్తామని రాష్ట్ర మత్స్య పరిశ్రమ క్రీడలు యువజన శాఖా మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ఆదివారం భూ నిర్వాసితులకు పరిహార చెక్కులను నారాయణపేట ఆర్డీవో కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ కోసం పోరాటం చేసిన అన్నీ పార్టీ లకు, ప్రతీ ఒక్కరికి ధన్యవా దాలు తెలిపారు. ప్రాజెక్ట్ కోసం భూమి ఇచ్చిన రైతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భారత దేశ చరిత్రలో ఏ ప్రాజెక్ట్‌కు కూడా ఇంత నష్టపరిహారం ఇవ్వలేదని అన్నారు. నారాయణపేట ప్రాంతమంతా వర్షాధారిత ప్రాంతం అని ఇక్కడ ప్రాజెక్ట్ కట్టాల్సిన ఆవిష్యకత ఎంతైనా ఉందన్నారు. దానికి మక్తల్- నారాయణపేట- కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఒక్కటే శరణ్యమన్నారు. సీఎం మన ప్రాంతం బిడ్డ కాబట్టే భూనిర్వాసితులకు రూ.14 లక్షల నుండి 6 లక్షలకు పెంచి 20 లక్షల నష్ట పరిహారం వచ్చిందని తెలిపారు. ఎకరానికి ఆరు లక్షలు పెంచేందుకు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి కష్టపడ్డానని తెలిపారు. నాకు ఏమి ఇవ్వకున్నా రైతులకు నష్ట పరిహారం ఇవ్వండి అని మిగతా 10లో..

## సదాశివపేట మండలంలో బిఆర్ఎస్‌కు భారీ షాక్

- కాంగ్రెస్ పార్టీలో చేరిన పిఎసిఎస్ మాజీ చైర్మన్
- పార్టీలోకి ఆహ్వానించిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**సదాశివపేట జనవరి 04 (జనం సాక్షి)**

సదాశివపేట మండలంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తలిగింది. సదాశివపేట పిఎసిఎస్ మాజీ చైర్మన్, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అనుచరుడు రత్నాకర్ రెడ్డి తన అనుచరులతో కలిసి ఆదివారంకాంగ్రెస్ పార్టీలో చేరారు. టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షమాలను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఎప్పటికీ పార్టీ అండగా ఉంటుందని, పార్టీలో తగిన గుర్తింపు ఇస్తామని తెలిపారు. సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిని పార్టీలోకి మిగతా 10లో..



## కాంగ్రెస్‌లోకి ముర్తుజాపూర్ సర్పంచ్ నాగమ్మ

- పార్టీలోకి ఆహ్వానించిన జహీరాబాద్ ఎంపీ

**న్యాల్ కల్, జనవరి 04 (జనం సాక్షి) :**

కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షమ పథకాలను ఆకర్షితులై స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించిన సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

న్యాల్ కల్ మండలం, ముర్తుజాపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ నాగమ్మ,మాజీ ఉపసర్పంచ్ మోహన్ రెడ్డిలు ఆదివారం నారాయణఖేడ్ లోని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ నివాసంలో చేరారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఉప సర్పంచ్ దయానంద్, ప్రేమ్ కుమార్, ఆజాం పటేల్, రాజేష్, మాణిక్ రెడ్డి, రమేష్, జీవన్ రావు,దినకర్, విజయ్ కుమార్, అఖిల్, పండరి, రియాజు ద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## రూ.1200 కోట్లతో స్మార్ట్ సిటీ




- అల్లాదుర్గం - మెటల్ కుంట, జహీరాబాద్ - బీదర్ రహదారులకు మహర్దశ
- చిన్న పంచాయతీల భివృద్ధికి రూ:5 లక్షలు, పెద్ద పంచాయతీలకు10 లక్షలు
- త్వరలో గ్రామ పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులు
- దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ కు కంచుకోట న్యాల్ కల్ మండలం
- జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, జహీరాబాద్ ఇన్చార్జి చంద్రశేఖర్

**న్యాల్ కల్,జనవరి 04 (జనం సాక్షి)**

మరో నాలుగైదు సంవత్సరాల్లో జహీరాబాద్ నియోజకవర్గం, ప్రధానంగా న్యాల్ కల్ మండలం అభివృద్ధితో రూపు రేఖలు మారిన ఉన్నాయని, జాతీయ ఉత్పాదక మండలి (నిమ్జ్) ప్రాజెక్టు పనుల ఏర్పాటుకు భూసేకరణ శరవేగంగా కొనసాగుతోందని, వివిధ రకాల పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి పనులు చక్క చక్క కొనసాగుతున్నాయని, నిమ్జ్ ప్రాజెక్టు ప్రదేశంలో రూ:1200 కోట్లతో..స్మార్ట్ సిటీ కేంద్రంగా మారనుందని, అల్లాదుర్గం - మెటల్ కుంట, మిగతా 10లో..



## ఖిల్లా సేవ సమితి ఆధ్వర్యంలో కళ్ళ జోళ్ళు పంపిణీ

**ఖిల్లా ఘనపురం, 04, జనవరి, (జనం సాక్షి) :**
ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం ఖిల్లా సేవ సమితి ఆధ్వర్యంలో గత వారం ఉచిత కంటి పరీక్ష చేసుకున్న వారిలో కాళ్లజోళ్ళు అవసరమైన వారికీ కొత్త కాళ్లజోళ్ళు దాదాపు 172 మంది లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమానికి అతిథిలుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగారం ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ సేవ కార్యక్రమాలలో మండల ప్రజల మన్నలాలు పొందుతున్న ఖిల్లా సేవ సమితి సభ్యులు రాగిరి పెద్ద రాజు, గోపాల్ కోరిగేలా, శివ కుంచరపు మిగతా సభ్యులకు గ్రామ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజలకు అవసరమాయ్యే ఈ లాంటి మంచి మంచి కార్యక్రమలు మరిన్నో జరపలని భవిషత్తులో ఖిల్లా సేవ సమితి కి అండగా ఉంటామని మా తరపున సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. పార్టీ మండల అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య, విప్పాటూరి విక్రమ్, శివ శంకర్,రాంచేంద్రీ, వెంకటేష్, బాలరెడ్డి, మ్యాతారి దాసు, తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తి డబుల్ బెడ్ రూం ఇండ్లను వెంటనే పూర్తి చేయాలి

**- బీజేపీ హుస్నాబాద్ నిరసన**

**హుస్నాబాద్ జనవరి 4 (జనం సాక్షి) :**
ఇందిరమ్మ ఇండ్ల మంజూరీలు, బిల్లుల పెండింగ్, డబుల్ బెడ్ రూం ఇండ్లకు పంగనామాలు పెడుతూ లబ్ధిదారులపై మంత్రి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ హుస్నాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ పట్టణ శివారులో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల వద్ద లబ్ధిదారులతో కలిసి బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారంతో 480 డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించగా, వాటిలో 90కు పైగా ఇండ్లు పూర్తి కాకముందే హడావిడిగా పట్టాలు ఇచ్చి, చేతులు దులుపుకోవడంతో లబ్ధిదారులు తీవ్ర నిరాశకు గురయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గారి దృష్టికి, ఆర్ అండ్ బీ అధికారుల దృష్టికి పలుమార్లు వినతిపత్రాల ద్వారా సమస్యలు తెలియజేసినప్పటికీ ప్రభుత్వం చలనం లేకుండా వ్యవహరిస్తోందని ఆరోపించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్‌ను రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతానని ప్రకటనలు చేస్తూ, వాస్తవంగా ప్రజా సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా సమస్య పరిష్కారం కావడం లేదని, ఇండ్లు ఎందుకు పూర్తి చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మంత్రి గారిపై ఉందన్నారు. గత శాసనసభ్యుల నిర్లక్ష్యం వల్ల హుస్నాబాద్ ప్రాంతం 20 ఏళ్లుగా వెనుకబడిందని, ఇప్పుడు మంత్రిగా ఉన్నప్పటికీ ప్రజల గోడును పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. గౌరవెల్లి నిర్వాసితులను డబుల్ బెడ్ రూం ఇండ్లలో ఉంచి, ఇప్పుడు వారు ఇండ్లు ఖాళీ చేయమని చెబుతుండటంతో అసలు లబ్ధిదారులు కిరాయి ఇండ్లలో జీవించాల్సి వస్తోందని తెలిపారు. వెంటనే ఆక్రమణలో ఉన్నవారిని ఖాళీ చేయించి, లబ్ధిదారులకు ఇండ్లు అప్పగించాలని డిమాండ్ చేశారు. మౌలిక సదుపాయాలు లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే యుద్ధప్రాతిపదికన అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లను పూర్తి చేయాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో లబ్ధిదారులతో కలిసి మంత్రి కార్యాలయానికి పాదయాత్ర చేసి, కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శి ఆకోజు అరుణ్ కుమార్, శక్తి కేంద్ర ఇంచార్జీ నారోజు నరేష్, సీనియర్ నాయకులు తోట సమ్మయ్య, పోలోజు రవీందర్, కాదాసు నర్సయ్య, మహిళా మోర్చా నాయకురాలు లకవత్ శారద, నాయకులు అబ్బిడి లింగారెడ్డి, పోగుల శేఖర్, న్యాలం సందీప్ పాటు కాలనీవాసులు శారద, జ్యోతి, స్వరూప, సారవ్వ, వెంకవ్వ, సారయ్య, రాజయ్య పాల్గొన్నారు.

# విచ్చల విడిగా బెల్ట్ షాపులు



పరిస్థితులు కూడా కనిపిస్తున్నాయి. మద్యం షాపుల్లో క్వార్టర్లు మాత్రమే ఉన్నాయని, ఫుల్ బాటిల్స్ లేవని చెప్పటం పరిపాటిగా మారింది. మద్యం అక్రమంగా అమ్మకాలు జరిపినా... బెల్టాపులు నిర్వహించినా.. ఎమ్మార్పీ ఉల్లంఘించినా.. కఠిన చర్యలు తప్పవన్న హెచ్చరికలను ఆచరించే వారుకాని, పాటించేవారు కాని జిల్లాలో ఎక్కడా కానరావడంలేదు. గ్రామాల్లో, పట్టణ శివార్లలో విచ్చలవిడిగా బెల్ట్ దుకాణాల్లో జరు గుతున్న మద్యం విక్రయాల ఆధారంగా ఈ విషయం తేటతెల్ల మవుతోంది. బెల్ట్ ఉండకుండా చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ ఎక్సైజ్, పోలీసుల మామూళ్ల వసూళ్లతో అపహాస్యం పాలవుతోంది. యథేచ్ఛగా బెల్టుషాపులు నిర్వహిస్తున్నా పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తేనే పోలీసు, ఎక్సైజ్ శాఖ దాడులు చేస్తున్నాయేకాని వీటి నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**బెల్టుషాపుల వద్దకే మద్యం డెలివరీ..**
వ్యాపారంలో పోటీ పెరగడంతో మందుబాబులను ఆక ర్షించేందుకు మద్యం దుకాణాలు వివిధ రకాలుగా పోటీపడుతున్నాయి. ఇందులో భాగంగా తమ అమ్మకాలు పెంచుకునేందుకు బెల్టు షాపులు ఎక్కడైతే నిర్వహిస్తారో అక్కడికే నేరుగా సంబంధిత మద్యం దుకాణాల యజమానులు మద్యాన్ని ఆటోల ద్వారా అందజేస్తున్నారు. గతంలో బెల్టు షాపులు నడిచిన అనధికారికంగా నడిచేవి. బెల్టు షాపుల యజమానులు బ్రాందీ షాపుల వద్దకు వెళ్లి ఒక కార్టన్ లేదా రెండు కార్టన్లు తెచ్చుకుని అమ్ముకునేవారు. అవి అయిపోతే తదుపరి రోజు వరకు ఆగి తెచ్చుకోవడం జరిగేది. ఇదంతా కూడా భయం భయంగానే చేసేవారు. అయితే ఇప్పుడు బెల్టుషాపులు పేరుకు అనధికారికమే కానీ.. మద్యం షాపుల కన్నా కూడా అధికారికంగా అమ్మకాలు సాగిస్తున్నాయనడం లో ఎటువంటి అతిశయోక్తి లేదు. దీంతో గ్రామగ్రామాన ప్రతి కాలనీలోనూ, వాడలోనూ మద్యం అందుబాటులోకి రావడంతో మద్యం ప్రియులు నిత్యం మందు త్రాగుతూ మత్తులోనే తూలుతూ కుటుంబాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుండడంతో ఆయా కుటుంబాల ఆర్థిక పరిస్థితి కూడా రోజురోజుకు దిగజారిపోతుంది. అదేవిధంగా మద్యం ప్రియుల ఆరోగ్యం కూడా నాశనం చేసుకుంటున్నారు.

**మునిపల్లి మండలంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు..**
సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలో మూడు వైన్స్ దుకాణాలు ఉన్నాయి. ఈ మధ్య టెండర్ లో మద్యం దుకాణాలు దక్కించుకున్న వ్యాపారులు బెల్ట్ షాపులకు విచ్చలవిడిగా మద్యం సరఫరా చేస్తున్నారు. రోజు ఆయా మద్యం దుకాణాలకు సంబంధించిన బెల్ట్ షాపులకు ఆటోల ద్వారా మద్యం సరఫరా చేస్తున్నారు. బెల్టు దుకాణాలలో ఉదయం 5 గంటల నుంచి రాత్రి ఒంటిగంట వరకు గ్రామాలలోని బెల్టు దుకాణాలలో మద్యం విక్రయిస్తున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. వైన్స్ లల్లో అమ్మే ధర కన్నా బెల్టు దుకాణాలలో అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ బెల్ట్ షాపుల యజమానులు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కట్టడి చేయాల్సిన ఎక్సైజ్ అధికారులు చూస్తూ చూడనట్లు వ్యవహారిస్తున్నారని గ్రామ ప్రజలు మండిపడుతున్నారు.

**చిరుదిల్లా వ్యాపారస్తుల దోపిడి..**
జిల్లాలోని ఆయా వైన్స్ ల వద్ద ఏర్పాటు చేసిన చిరుదిల్ల వ్యాపారస్తులు మద్యం బాబులను నిలువునా దోచేస్తున్నారు. వైన్స్ ల పక్కనే ఏర్పాటుచేసిన సెట్టింగ్ రూములలో, వైన్స్ ల ముందు ఏర్పాటుచేసిన చిరుదిల్ల వ్యాపారస్తులు ఇష్టానుసారంగా అమ్మకాలు నిర్వహిస్తున్నారు. బైల్ పల్లి, బెబ్బర్లు, శనిగలు తదితర తినుబండారాలు రూ. 10 కి ఒక చిన్న స్పూన్ తోని రెండు స్పూన్లు ఇస్తున్నారు. అలాగే నాన్ వెజ్ కూడ నాసిరకం ఆయిల్ తో చేసి అమ్ముతున్నట్లు మందుబాబులు ఆరోపిస్తున్నారు. ఇదేంటని నిర్వాహకులను ప్రశ్నిస్తే రోజు వైన్స్ యజమానులకు పెద్ద మొత్తంలో ఇవ్వాల్సి వస్తుందని అలా అమ్మకుంటే కూలి కూడా రాదని తెలిపారు.

## భక్తులకు మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ నేడు నిరసన





**హుస్నాబాద్ జనవరి 4 జనం సాక్షి :**
మహా శివరాత్రి నాటికి భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సోమవారం రోజున ఉదయం 10 గంటలకు, పొట్లపల్లి సయంబు రాజరాజేశ్వర స్వామి ఆలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన హామీని ఇప్పటివరకు నిలబెట్టుకోలేదని, హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచినా సమస్యల పరిష్కారం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. హామీగా బాండ్ పేపర్ కూడా రాసి ఇచ్చినప్పటికీ, పనులు ప్రారంభం కాకపోవడం దురదృష్టకరమన్నారు. రాబోయే ఫిబ్రవరిలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయానికి వచ్చే మహిళా భక్తులు, సాధారణ భక్తులకు కనీస సౌకర్యాలు కూడా లేవని తెలిపారు. ముఖ్యంగా టాయిలెట్లు, విశ్రాంతి గదులు లేవని, భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కావున మహాశివరాత్రి నాటికి యుద్ధప్రాతిపదికన టాయిలెట్లు, రూమ్స్ నిర్మించి భక్తులకు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నిరసనకు పాత్రికేయ మిత్రులందరూ హాజరై, తమకు సహకరించాలని కోరుతూ ఇదే తమ ఆహ్వానమని వారు తెలిపారు.

## సొంత నిధులతో బోరు



**పుల్కల్ 04, జనవరి, (జనం సాక్షి) :**
మండల కేంద్రంలోని సంగమేశ్వరుని ఆలయం వద్ద స్థానిక సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డి సొంత నిధులతో బోర్ వేయించారు. 6 వార్డు, 7వార్డు, బీరప్ప ఆలయం వద్ద బోర్ వేయించాను. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్య క్రమం లో ఉప సర్పంచ్ ప్రవీణ్, మాజీ సర్పంచ్ శ్రవణ్ కుమార్, కోపిల కిష్టయ్య, కృష్ణమయ్య, కోపిల లక్ష్మయ్య, బెస్త శ్రీనివాస్, మల్లారెడ్డి ,వెంకట్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో పతకాలు సాధించండి

**- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**



**అమీన్పూర్ 04, జనవరి, (జనం సాక్షి) :**
త్వరలో జరగనున్న జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ క్రీడా పోటీలలో మెరుగైన ప్రదర్శనతో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని పటాన్చెరు శాసన సభ్యులు, మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. భారతి నగర్ డివిజన్ పరిధిలోని విద్యుత్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల కరీంనగర్ లో జరిగిన రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో ఓవరాల్ ఛాంపియన్షిప్ విభాగంలో రెండవ స్థానంతో పాటు మార్చ్ ఫాస్ట్ విభాగంలో ప్రథమ స్థానం సాధించిన సంగారెడ్డి జిల్లా జట్టుకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ట్రోఫీలను బహుకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు, యువతకు క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు క్రీడా పోటీలలో పాల్గొనడం స్ఫూర్తిదాయకమన్నారు. మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మర్రి లక్ష్మరెడ్డి, సంగారెడ్డి జిల్లా కన్వీనర్ గురువా రెడ్డి, బిహెచ్ఇఎల్ మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉదయ్ కుమార్, ఐలేష్ యాదవ్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# అందరి నోట ఒకే మాట.. ఫార్మాల్డి హైడ్ కంపెనీ మాకొద్దు




**కంపెనీకి అనుకూలంగా మాట్లాడిన ఏపీ పెయిడ్ ఆర్టిస్టులు**

**పెయిడ్ ఆర్టిస్టులపై ప్రజాగ్రహం**

**సురక్షిత ప్రదేశానికి తరలించిన పోలీసులు**

**ప్రజాభిప్రాయ సేకరణకు హాజరైన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు**

**న్యాల్ కల్, జనవరి 04, (జనం సాక్షి) :** పార్టీలకు అతీతంగా ప్రజలు ఏకమైతే ఎంతటి జటిలమైన సమస్యను చేదించవచ్చని మరో మారు రుజువు చేశారు పల్లె ప్రజలు. పచ్చని పంట పొలాల్లో పేలనున్న.. ఫార్మాల్డి హైడ్ కంపెనీ అందరి నోట ఒకే మాట మాకు వద్దే వద్దంటూ.. ప్రజా చైతన్యం వెల్లు విరిసింది. శనివారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ సభకు ప్రజానీకం వందలాదిగా తరలివచ్చి తమ వాణిని వినిపించారు. మహిళలు, యువకులు, విద్యార్థులు, నాయకులు, రైతులు, రైతు కూలీలు.. రసాయన పరిశ్రమకు వ్యతిరేకంగా మాకు వద్దే వద్దు అంటూ ముక్తకంఠంతో వ్యతిరేకించారు. జిల్లా అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా పర్యావరణ పరిరక్షణ మండలి అధికారిణి విజయలక్ష్మి, జహీరాబాద్ డివిజన్ ఆర్డీఓ దేవుజాలో సమక్షంలో.. కర్మాగారం ఏర్పాటుకు సంబంధించి ((ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీపీజేఏసీ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పరిశ్రమ ఏర్పాటుతో ప్రజానీకానికే కలిగే ప్రమాదాలను వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కొందరు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పరిశ్రమకు అనుకూలంగా మాట్లాడారు. పరిశ్రమ ఏర్పాటు చేస్తున్న గ్రామ ప్రజానీకానికి సభలోకి రాకుండా అడ్డుకున్న పోలీసులు.. ఏపీకి చెందిన స్వచ్ఛంద సంస్థల ముసుగులో వచ్చిన పెయిడ్ ఆర్టిస్టులను సభలోకి ఎలా వచ్చారని కాలుష్య నియంత్రణ మండలి, పోలీస్ అధికారులను స్థానిక ప్రజానీకం, తెలంగాణ రాష్ట్ర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ప్రశ్నల వర్షం కురిపించారు. జిల్లా ఉన్నతాధికారులు, పరిశ్రమ యజమాని పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి ప్రజానీకానికి పొంచున్న ప్రమాదంపై ఎందుకు వివరించలేదని అధికారులను ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రజాభిప్రాయ సేకరణ కొనసాగడం ఏంటని.. శాస్త్రవేత్త రాష్ట్ర కన్వీనర్ బాబురావు జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారిణి విజయలక్ష్మికి ప్రశ్నించారు. దాదాపు 5 గంటల పాటుగా సాగిన ప్రజాభిప్రాయ సేకరణ సభలో ప్రజానీకం ముక్తకంఠంతో పరిశ్రమ ఏర్పాటుకు వ్యతిరేకించారు. పోలీస్ ల భద్రత మధ్య సభ ప్రశాంతంగా కొనసాగడంతో ఉన్నతాధికారులు, పోలీసులు ఒకింత సంతోషం వ్యక్తం చేశారు.

### గ్రామం చుట్టూ అనుమతి లేని పరిశ్రమలు ఎన్నో...

**– సంజీవరెడ్డి, సామాజికవేత్త మల్గి గ్రామం.**



గ్రామ శివారులో ఈ వాటికే అనుమతిలేని పరిశ్రమలు కొనసాగుతున్నాయి. ఒక పేరున పరిశ్రమ అనుమతి పొంది.. మరో పరిశ్రమను కొనసాగిస్తున్నారు. మాంసం వ్యర్థాల పరిశ్రమతో స్థానిక ప్రజానికం తీవ్ర ఇబ్బందులకు గురవుతుంది. కంకర మిషన్ కర్మాగారం ద్వారా వచ్చే శబ్ద, వాయు కాలుష్యంతో ఇండ్లకు బీటలు వాడుతున్నాయి. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయింది. తాజాగా మరో ప్రమాదకరమైన రసాయన పరిశ్రమ ఏర్పాటు చేయడం ఎంత మాత్రం సరికాదు. పరిశ్రమ ఏర్పాటుకు అడ్డుకొని తీరుతాం.

### పొలానికి వెళ్లేందుకు భయంగా ఉంది

**– కల్పన మహిళా కూలి రైతు మల్గి.**



గ్రామానికి దగ్గర్లోనే కంకర మిషన్ శబ్దం, పొగలతో పంట పొలాలకు వెళ్లలేకపోతున్నాం. గుడ్డు మాంసం ద్వారా వచ్చే రక్తం, వాసన వల్ల పొలాలకు వెళ్లలేక పోతున్నాం. మా స్వంత పొలాలకు వెళ్లాలంటే ఆ పరిశ్రమ రోడ్డు మార్గం ద్వారానే అనునిత్యం వెళ్లాల్సి వస్తోంది. పలుమార్లు అధికారులు, పెద్దలకు మొరపెట్టుకున్న ప్రయోజనం లేకుండా పోయింది. కురిస్తే చాలు రక్తం, కలుషిత నీరు కాలువలు ద్వారా వాగుల్లోకి చేరుతోంది.

### నిబంధనలకు విరుద్ధంగా కర్మాగారం ఏర్పాటుకు చర్యలు

**– ప్రజల కోసం శాస్త్రవేత్త రాష్ట్ర కన్వీనర్ బాబురావు.**



మల్గి గ్రామ శివారులో కొనసాగుతున్న కెమికల్ కర్మాగారం పరిశ్రమల నియమ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతోంది. జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారుల తీరుపై ఒకింత అసహనం వ్యక్తం చేశారు. కేవలం స్థానిక గ్రామానికి చెందిన ప్రజానీకాన్ని అనుమతించడం, సమీప గ్రామాల్లోని ప్రజానీకాన్ని అడ్డుకోవడం చట్ట విరుద్ధం. సమీపంలో కర్ణాటక రాష్ట్ర సరిహద్దు గ్రామాల నుండి సభకు ప్రజలు రాకుండా పోలీసులు అడ్డుకోవడం ఎంత మాత్రం సరికాదు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను అడ్డుకొని ఇతర రాష్ట్రాలకు చెందిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను సభలోకి ఆహ్వానించి పరిశ్రమకు అనుకూలంగా ప్రసంగించడం చట్ట విరుద్ధం. ప్రజాభిప్రాయం మేరకే పరిశ్రమను ఏర్పాటు చేయాలని, అందుకు విరుద్ధంగా పరిశ్రమను ఏర్పాటు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉండే ఆస్కారం ఉంది. ఏర్పాటు చేస్తున్న రసాయన కర్మాగారంతో స్థానిక ప్రజానీకంతో పాటు సమీప గ్రామ ప్రజానీకానికి, వ్యవసాయ రంగానికి నష్టం వాటిల్లనుంది. భూగర్భ జలాలు, వాయు కాలుష్యంతో ప్రజలు ప్రాణాంతకమైన రోగాల బారిన పడమన్నారు.

### కెమికల్ కర్మాగారం మాకు వద్దే వద్దు

**– అజ్మొద్దీన్ మాజీ సర్పంచ్ మల్గి.**



తెలంగాణ – కర్ణాటక సరిహద్దు, పచ్చని పంట పొలాల ప్రదేశంలో కెమికల్ కర్మాగారం ఏర్పాటుకు మేము వ్యతిరేకం. ప్రజలు, రైతులు, పాడి పరిశ్రమకు ఉపయోగపడే పరిశ్రమలను ఏర్పాటు చేయండి సంపూర్ణంగా సహకరిస్తాం. ప్రజా ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని నష్టం కలిగించే పరిశ్రమలు మాకు వద్దు. పరిశ్రమ ఏర్పాటుతో స్థానికులకు ఉపాధి అవకాశాలంటూ మోసం చేయడమే తప్ప.. గ్రామాభివృద్ధికి ఎలాంటి ప్రయోజనం లేదు. ఎట్టి పరిస్థితుల్లో పరిశ్రమను అడ్డుకొని తీరుతాం.

### ప్రాణాలైనా ఇస్తాం.. పరిశ్రమను ఏర్పాటు ఆపేస్తాం

**– అనిల్ కుమార్ విద్యావేత్త మల్గి.**



ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం ప్రజాభిప్రాయానికి భిన్నంగా పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు చేపడితే చూస్తూ ఊరుకోం. ప్రాణాలను ఫణంగా పెట్టైనా అడ్డుకొని తీరుతాం. ప్రస్తుతం ప్రశాంతమైన వాతావరణంలో సభ జరిగేందుకు అందరూ సహకరించారు. వ్యవసాయం, పాడి పరిశ్రమను నాశనం చేసే పరిశ్రమను ఏర్పాటును అడ్డుకొని తీరుతాం.



## బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత



**హుస్నాబాద్ 04, జనవరి, (జనం సాక్షి) :** హుస్నాబాద్ మండలం పందిళ్ళ గ్రామానికి చెందిన బండి కొమురయ్య, దిండిగాల లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో చెందారు. ఐతే బాధిత కుటుంబానికి అండగా నిలిచిన మాజీ ఉపసర్పంచ్ నెల్లి శ్రీనివాస్ ఆదివారం 25 కిలోల చొప్పున రెండు బియ్యం బస్తాలను అందజేశారు. బాధిత కుటుంబాలకు పూర్తిస్థాయిలో అన్ని సమకూర్చకపోయినా తోచిన సహాయం చేశానన్నారు. ఈ అందజేతలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## చందంపేటలో స్వచ్ఛభారత్



**చిన్నశంకరంపేట జనవరి 04 (జనంసాక్షి) :** చిన్నశంకరంపేట మండలం చందంపేట గ్రామంలో ఆదివారం సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఒకటవ వార్డులో పిచ్చి మొక్కల చెట్లు, ప్లాస్టిక్, తొలగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతినెల ఒక వారం లో గ్రామాలలోని చెత్తాచెదాన్ని, గ్రామాలలోని రోడ్లను పరిశుభ్రత చేయడం వంటి కార్యక్రమాలు గ్రామంలో చేయనున్నట్లు తెలిపారు. గ్రామంలో గుంతలు, నీటి నిల్వలు ఉన్న ప్రదేశాలను గుర్తించి పూడిచి వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సింలు, వార్డు సభ్యులు రామకృష్ణ, గాజుల లావణ్య, గ్రామస్థులు పాల్గొన్నారు

## మల్లోజు బాలమణి కుటుంబానికి అండగా ఉంటాం

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు - గోకమల్ల కరుణాకర్**

**వెల్దండ జనవరి 04 (జనం సాక్షి) :** వెల్దండ మండలం లోని రాచూర్ గ్రామానికి చెందిన మల్లోజు బాలమణి ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గోకమల్ల కరుణాకర్ 5000/– రూపాయలు పార్టీ నాయకులతో ఆర్థిక సహాయం గ్రామస్థుల సమక్షంలో అందజేశారు.వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. .ఈ కార్యక్రమంలో గ్రామస్థులు వెంకట్ రావు,రౌతు రాజన్న, కంకల రమేష్,వెంకటయ్య,గుత్తి సత్యనారాయణ, చాకలి కృష్ణయ్య,గుత్తి బాలకృష్ణ, ప్రేమ్ సాగర్,వార్డు సభ్యులు పడకంటి వెంకటేష్, రమేష్, రామార్జున్, ప్రేమ్ కుమార్,గ్రామస్థులు రాజు, జగదీష్,గోద శ్రీనివాస్ గౌడ్, పవన్, తదితరులు పాల్గొన్నారు.





# బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



**చిన్నశంకరంపేట జనవరి 04 (జనంసాక్షి) :**
చిన్నశంకరంపేట మండలంలోని గజగట్లపల్లి గ్రామాభివృద్ధి కొరకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రూ.20 లక్షల లక్షల నిధులు ఆదివారం మంజూరు చేశారు. బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ కందుకూరి మీనా రవీందర్ తో పాటు, బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో ఆదివారం చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.
శంకరంపేట మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, సర్పంచ్ ఫోరం మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆవుల గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పోతురాజు రమణ, శ్రీమన్ రెడ్డి, ఆధ్వర్యంలో చేరగా, మాజీ ఎంపిటిసి సింగమోల్ల ఉదయ్ కుమార్, శంకరం పేట మాజీ ఉప సర్పంచ్ జీవన్ ఎస్ఎంసి చైర్మన్ మాజీ కందుకూరి శ్రీహరి, బిఆర్ఎస్ రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షుడు ముంద్రాతి శంకర్,గజగట్లపల్లి గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని మాజీ సర్పంచ్ కందుకూరి మీనా రవీందర్,మాజీ పిఎసిఎస్ చైర్మన్ కందుకూరి శ్రీహరి, యాదగిరి,ఐరేని దశరథగౌడ్,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు పసుల చంద్రశేఖర్, రెడ్డి ప్రవీణ్,మాజీ సర్పంచ్ ఏనుగుల రాఘవులు, పసుల అంజయ్య,ఏనుగుల మధుసూదన్, ముత్తగారి చంద్రయ్య, శివ్వయల శివకుమార్, శివయ్యల సత్యం,మాజి వార్డ్ మెంబర్ ముంద్రాతి సంజీవులు, శివయ్యల జలంధర్, బండారు లచ్చల్, శివయ్యల సత్యం,ఉప్పలపు దుర్గయ్య, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# పద్మశాలి సంఘం మండల పట్టణ అధ్యక్షుడు ఉడుత శ్రీమన్

**చిన్నశంకరంపేట జనవరి 04 (జనంసాక్షి) :**
చిన్నశంకరంపేట పట్టణ పద్మశాలి సంఘం నూతన అధ్యక్ష కార్యవర్గాన్ని మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర దేవాలయం వద్ద సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన సంఘ పట్టణ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పద్మశాలి సంఘం మండల పట్టణ అధ్యక్షుడుగా ఉడుత శ్రీమాన్ నారాయణ, ఉపాధ్యక్షుడు నక్క నర్సింలు, సిరిగద్దె పవన్, సెక్రటరీ. సిరిగద్దె ప్రవీణ్ కుమార్, జాయింట్ సెక్రటరీ సిరిగద్దె రాము, ట్రెజరరీ వనం శ్రీనివాస్, ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్షులు శ్రీమన్నారాయణ తెలిపారు. తనకు ఈ పదవి పొందినప్పటికీ సంఘం నియమని జిల్లా అధ్యక్షుడు మేకలు జయరాంలు,మండల అధ్యక్షుడు తలకొక్కల శ్రీనివాస్,వైనం నర్సింలు, మాజీ అధ్యక్షుడు ఎరగంటి కిష్టయ్య అభినందనలు తెలిపారు.



# యోగ సాధన సంపూర్ణ ఆరోగ్యానికి మార్గం

**నారాయణపేట జనవరి 04 (జనంసాక్షి) :**
యోగ సాధన ద్వారా వృత్తి జీవితంలో ఏర్పడే ఒత్తిడిని తగ్గించుకోవచ్చని, యోగా వల్ల మానసిక-శారీరక ప్రశాంతతతో పాటు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పలువురు వక్తలు తెలిపారు. యోగాన్ని ప్రతి ఒక దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం 6 గంటలకు, నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొండారె డ్డిపల్లి చెరువు గట్టు వద్ద, పతాంజలి యోగ సమితి ఆధ్వర్యంలో, యోగ గురువు సురేష్ మార్గదర్శకత్వంలో ప్రకృతి ఒడిలో యోగ సాధన కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది యోగాభ్యాసకులు, దామర గిద్ద నుండి విద్యార్థులు ఉపాధ్యాయులుపాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఎస్పీ నల్లపు లింగయ్య,జిల్లా వైద్య అధికారి జయచంద్ర మోహన్, బిజెపి సీనియర్ నాయకులు నాగురావు నామాజీలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా వివిధ రకాల యోగాసనాలు, ప్రాణాయా మాలు నిర్వహించగా, నిత్య యోగాభ్యాసం వల్ల శరీరానికి ఆరోగ్యం, మనసుకు ప్రశాంత త లభిస్తుందని యోగ గురువు సురేష్ వివరించారు. ప్రతిరోజూ



యోగాన్ని జీవితం లో భాగం చేసుకోవడం ద్వారా అనేక రకాల రోగాల నుండి దూరంగా ఉండవచ్చని ఆయన తెలిపారు. డిఎస్పీ నల్లపు లింగయ్య మాట్లా డుతూప్రస్తుత పోటీ ప్రపం చంలో ఉద్యోగ ఒత్తిడి ప్రతి ఒక్కరిపై ప్రభావం చూపు తుందని, అలాంటి పరిస్థి తుల్లో యోగ సాధన మానసి క స్థైర్యాన్ని పెంపొందిస్తుందని డిఎస్పీ తెలిపారు. యోగా ద్వారా క్రమశిక్షణ, సహనం పెరుగుతాయని, ముఖ్యంగా యువత యోగాన్ని అలవా టు చేసుకోవాలని ఆయన సూచించారు.
ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యోగ సాధన ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. డిఎం హెచ్ఓ జయచంద్ర మోహన్ మాట్లాడుతూ యోగం ఒక సంపూర్ణ ఆరోగ్య విధానమని, ఇది కేవలం వ్యాయామం మాత్రమే కాకుండా జీవన శైలిగా మారాలని డిఎం హెచ్ఓ తెలిపారు. నిత్య యోగాభ్యాసం వల్ల రక్తపోటు, షుగర్ వంటి జీవనశైలి వ్యాధులనునియంత్రించవచ్చని, శరీరంతో పాటు మనసు కూడా ఆరోగ్యంగా ఉంటుంద ని ఆయన వివరించారు. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. బీజేపీ సీనియర్ నాయకులు నాగు రావు నామాజీ మాట్లాడుతూ. ప్రకృతి మధ్య నిర్వహించిన యోగ సాధన కార్యక్రమం ఎంతో ఆహ్లాదక రంగా ఉందని తెలిపారు. భారతదేశం ప్రపంచానికి ఇచ్చిన గొప్ప సంపద యోగ మని, దీనిని ప్రతి ఒక్కరూ గర్వంగా స్వీకరించాలని ఆయన కోరారు. యోగా ద్వారా వ్యక్తిగత ఆరోగ్యం మెరుగుపడడమే కాకుండా సమాజంలో సానుకూల మార్పు వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నరసింహ, రాజు లహోటి, క్యాతన్ రఘు, అశోక్, వెంకటేష్, యశ్వంత్, సుదర్శన్, బాలాజీ, మల్లికర్జున్, నర్సింహులు, ఆర్మడు రిజర్వు పోలీసులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పంటల మార్పిడితో అధిక ప్రయోజనాలు

**రైతులు నూతన పద్దతుల్లో వ్యవసాయం చేయాలి**

**సెంట్రల్ నోడల్ అధికారి రమణ్ కుమార్**



**నారాయణపేట జిల్లా బ్యూరో జనవరి 04 (జనంసాక్షి) :**
రైతులు నూతన పద్ధతిలో వ్యవసాయం చేయాలని, పంటల మార్పిడితో అధిక లాభాలు పొందవచ్చని జాయింట్ సెక్రటరీ మినిస్ట్రీ ఆఫ్ కో ఆపరేషన్, పీఎండీడీ కేవై సెంట్రల్ జోనల్ అధికారి రమణ్ కుమార్ రైతులకు సూచిం చారు. ెండు రోజుల నారాయణపేట జిల్లా పర్య టనకు వచ్చిన ఆయన శనివారం జిల్లా కలెక్టరేట్‌లో ఇన్ ఛార్జీ కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి పీఎండీడీ కేవై కమిటీ సభ్యులతో సమీక్ష చేసిన విషయం విదితమే. రెండో రోజు ఆదివారం సెంట్రల్ జోనల్ అధికారి క్షత్రస్థాయి పర్యటనలో భాగంగా మరికల్ మండల కేంద్రాన్ని సందర్శించారు. గ్రామ రైతు శరణప్ప కు చెందిన ఆముదం పంట, టమాట తోటను ఆయన పరిశీలించారు. పంట కోత అయిన తర్వాత గడ్డిని తొలగించేందుకు నిప్పు పెట్టడంతో పొలం నల్లగా మారడం గమనించిన ఆయన పొలాల్లో నిప్పు పెట్టరాదనీ సూచించారు. ఆ ప్రాంత రైతులతో ముఖా ముఖి నిర్వహించారు. గత 40 ఏళ్ల క్రితం మన పెద్దలు ఒకే పద్దతి లో వ్యవసాయం చేసేవారని,అప్పట్లో వ్యవ సాయ అధికారులు ఉండే వారు కాదని, అప్పుడు ఒకే పద్ధతిలో వ్యవసాయం చేసేవారని ఆయన తెలిపా రు. కాలానుగుణంగా ప్రస్తుతం క్షత్రస్థాయిలో వ్యవ సాయ విస్తీర్ణ అధికారులు పర్యటించి పంటల మార్పిడి, వ్యవసాయ రంగంలో వస్తున్న కొత్త కొత్త మార్పుల గురించి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతోందని, అందుకు అనుగుణంగా రైతులు క్రాఫ్ డైవర్షన్ చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. గతంలో కేవలం తినడానికి సరిపడా పంట పండిస్తే చాలు అనే విధంగా వ్యవసాయం చేసే వారని, కానీ ఇప్పుడు ఉత్పత్తి పెంచేలా చేయాల్సిన అవసరం ఏర్పడిందని ఆయన తెలిపారు. కేవలం అధికారులు కార్యాలయంలో కూర్చుని చేయలేమని, వ్యవసాయ విస్తీర్ణ అధికారి నుంచి జిల్లా కలెక్టర్ వరకు అందరూ సమన్వయంతో పని చేయాల్సి ఉంటుందని,అందుకే కేంద్రం నుంచి క్షత్రస్థాయిలో పర్యవేక్షం చేందుకు తాను వచ్చానని సెంట్రల్ నోడల్ అధికారి రమణ్ కుమార్ స్పష్టం చేశారు. ప్రతిసారి వరి, పత్తి సాగు చేయకుండా ఆముదం, కందులు, కూరగాయలు సాగు చేస్తున్న మరికల్ రైతు శరణప్ప ను ఈ సందర్భంగా నోడల్ అధికారి అభినందిం చారు. ఒకే రకమైన పంటలు పండించడం ద్వారా నేలల్లో సారవంతం తగ్గుతుందని, పంటల మార్పిడి అవశ్యకత ఉందన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలపాలని ఆయన కోరగా పలువురు రైతులు మరికల్ లో వ్యవసాయ మార్కెట్ యార్డు, కూరగాయల మార్కె ట్ ఏర్పాటు చేయాలని, కోయిల్ సాగర్ కాల్వల నీటిని తమ పంట పొలాలకు మల్లిం చాలని,పత్తి కొనుగోలులో ప్రాధాన్యత ఇవ్వాలని,ధాన్యం అరబెట్టేందుకు ఫ్లాట్ ఫామ్ లు ఏర్పాటు చేయాలని నోడల్ అధికారికి విన్నవిం చారు. స్పందించిన ఆయన సీసీఐ కేంద్ర మేనేజర్ తో అక్కడి నుంచే ఫోన్ లో మాట్లాడి పత్తి కొనుగోళ్లలో జిల్లా రైతులకు మొదటి ప్రాధా న్యత ఇవ్వాలని సూచించా రు. ఉపాధి హామీ పథకంలో పత్తి పంట హార్వెస్టింగ్ కోసం కూలీలను నియమించాలని ఓ రైతు కోరగా, అది జాతీయ స్థాయిలో నిర్ణయం తీసుకో వాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. పీ ఎం డీ డీ కే వై బేస్ లైన్ డాటా ప్రస్తుత స్టేటస్ ప్రకారం కార్యాచరణ రూపొం దించుకో వాలని అధికారులకు ఆయన సూచించారు. అలాగే జిల్లాలో డైరీ ఫామ్ ను, ఫౌల్ట్రీ, గొర్రెల షెడ్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపించాలని జిల్లా పశుసం వర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి నీ ఆదేశించారు. జిల్లాకు చెందిన రైతుల మొబైల్ ఫోన్లలో వాతావరణ మార్పు లు, వ్యవసాయ పంట ఉత్ప త్తుల ధరలను తెలిపే యాప్ లను ఏఈఓలు డౌన్ లోడ్ చేసి ఇవ్వాలని సూచించారు. అనంతరం మరికల్ కు చెంది న దండు నారాయణ రెడ్డి కి చెందిన 28 ఎకరాల పొలంలో సాగు చేసిన వరి, శ్రీ గంధం, ఎర్ర చందనం, మామిడి, నిమ్మ తోట, ఫామ్ ఫౌండ్ ను పరిశీలించారు. మండలానికి ఒక పెద్ద రైతు ఇలా మల్టీ పర్పస్ పద్ధతిలో వ్యవసా యం చేయాల్సిన అవసరం ఉందని, చేసే విధంగా రైతుల ను ప్రోత్సహించాలని అధికా రులను ఆయన అదేశిం చారు. ఆ తర్వాత మరికల్ సమీపంలోని కన్మనూరు శివారులో గల గౌరు మోహన్ రెడ్డి కి చెందిన పొలంలో సాగు చేసిన ఆయిల్ ఫామ్ తోటను సెంట్రల్ నోడల్ అధికారి పరిశీలించారు. జిల్లాలోని నర్వ, మరికల్ మండలాల్లో ఆయిల్ ఫామ్ సాగు అధి కంగా ఉందని హార్టికల్చర్ అధికారి సాయిబాబా తెలిపారు. ఆయిల్ ఫామ్ పంటల సాగును చూసిన సెంట్రల్ నోడల్ అధికారి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా లో మిగతా రైతులు కూడా మారిన వాతావరణ పరిస్థి తులకు అనుగుణంగా రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను వినియో గించుకుని వ్యవసాయ ఉత్పాదకతను పెంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ( ఎఫ్ ఏ సీ) ఉమా శంకర్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, వికారాబాద్ ట్రైనీ కలెక్టర్ హర్స్ చౌదరి, డిఆర్డిఓ మొగు లప్ప , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, పశుసంవర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి, నాబార్డు అధికా రి షణ్ముఖ చారి, ఎల్డీఎం విజయకుమార్, డిపివో సుధాకర్ రెడ్డి,తహసిల్దార్ రామ్ కోటి, గ్రామ సర్పంచ్ గూప చెన్నయ్య, ఉప సర్పంచి ఎండీ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తి డబుల్ బెడ్ రూం ఇండ్లను వెంటనే పూర్తి చేయాలి

- బీజేపీ హుస్నాబాద్ పట్టణ పార్టీ నిరసన

**హుస్నాబాద్ జనవరి 4 జనం సాక్షి :** ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు ఉన్నా బిల్లులు పెండింగ్‌లో ఉండటం, డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారులపై కక్షసాధింపు చర్యలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ బీజేపీ హుస్నాబాద్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణ శివారులో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ, లబ్ధిదారులతో కలిసి బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ, గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారంతో 480 డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించిందని, అయితే వాటిలో 90కి పైగా ఇండ్లు పూర్తికాకముందే హడావిడిగా పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. దీని వల్ల లబ్ధిదారులు తీవ్ర నిరాశకు గురయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి, అలాగే ఆర్అండ్‌బీ అధికారుల దృష్టికి అనేకసార్లు వినతిపత్రాలు ఇచ్చినా సమస్యల పరిష్కారంలో చలనం లేదని ఆరోపించారు. హుస్నాబాద్ ప్రాంతాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా అభివృద్ధి చేస్తానని మంత్రి చెప్పినా, ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇది ప్రజల పట్ల నిర్లక్ష్యానికి, కక్షసాధింపునకు నిదర్శనమని అన్నారు.





లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ, మంత్రి చుట్టూ తిరుగుతున్నా డబుల్ బెడ్ రూం ఇండ్లను ఎందుకు పూర్తి చేయడం లేదో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో హుస్నాబాద్ ప్రాంతం 20 సంవత్సరాలు వెనుకబడిందని, ఇప్పుడు మంత్రిగా ఉన్నప్పటికీ సామాన్య ప్రజల సమస్యలపై శ్రద్ధ లేకపోవడం దురదృష్టకరమన్నారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లను వెంటనే పూర్తి చేయాలని, గౌరవెల్లి నిర్వాసితులను లబ్ధిదారుల ఇండ్లలో ఉంచడం వల్ల అసలు లబ్ధిదారులు కిరాయి ఇండ్లలో జీవించాల్సి వస్తోందని తెలిపారు. వెంటనే నిర్వాసితులను ఖాళీ చేయించి లబ్ధిదారులకు ఇండ్లు అప్పగించాలని డిమాండ్ చేశారు. మౌలిక సదుపాయాల లేమితో డబుల్ బెడ్ రూం కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించి, అసంపూర్తిగా ఉన్న ఇండ్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో లబ్ధిదారులతో కలిసి మంత్రి కార్యాలయానికి పాదయాత్ర చేసి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శి ఆకోజు అరుణ్ కుమార్, శక్తి కేంద్ర ఇంచార్జీ నారోజు నరేష్, సీనియర్ నాయకులు తోట సమ్మయ్య, పోలోజు రవీందర్, కాదాసు నర్సయ్య, మహిళా మోర్చా నాయకురాలు లకవత్ శారద, నాయకులు అబ్బిడి లింగారెడ్డి, పోగుల శేఖర్, న్యాలం సందీప్, కాలనీవాసులు శారద, జ్యోతి, స్వరూప, సారవ్వ, వెంకవ్వ, పాల్గొన్నారు.

## బొలోరో వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**మక్తల్, జనవరి 04 (జనంసాక్షి)** ద్విచక్ర వాహనాన్ని బోలోరో వాహనం ఢీకొన్న ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మక్తల్ మండలం సత్వారం గ్రామానికి చెందిన పాషా (22) ఆదివారం ఉదయం చికెన్ వ్యాపారానికి అవసరమైన కోళ్ళ కోసం ద్విచక్ర వాహనంపై మక్తల్ కు వస్తుండగా మక్తల్ నుంచి సిమెంటు లోడుతో ఆత్మకూరు వైపు వెళ్తున్న బోలోరో భూత్పూర్ గ్రామ పరిసరాల్లోని రిజర్వాయర్ దిగువ డ్యాం క్రాసింగ్ వద్ద వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పాషాకు తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే ప్రమాదానికి కారణమైన బోలోరో వాహనదారుడు గాయపడిన వ్యక్తిని పట్టించుకోకుండా అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. ఘటనను గమనించిన స్థానికులు పోలీసులకుసమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## సిసి రహదారులు నిర్మించాలని ఎంపీ డీకే అరుణమ్మకు వినతి



**మక్తల్, జనవరి 04 (జనంసాక్షి)** మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో సిసి రహదారులు నిర్మించాలని బిజ్వార్ సర్పంచ్ కొల్లంపల్లి ఆంజనేయులు ఆధ్వర్యంలో పాలమూరు జిల్లా కేంద్రంలోని ఎంపీ నివాసంలో డీకే అరుణమ్మను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం వారు పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. దీనికిగాను ఎంపీ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో భాజపా వార్డు సభ్యులు నేదగుం రాఘవేందర్, పోలీస్ చెన్న రెడ్డి, బారాస వార్డు సభ్యుడు మల్లయొల్ల వెంకటేష్ గౌడ్, భాజపా సీనియర్ నాయకులు గుడిసె రాజప్ప, ఆంజనేయులు గౌడ్, అశోక్ గౌడ్, తులసీదాస్, కుక్కలి వెంకటప్ప, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## బోయిన్‌పల్లి సర్పంచ్‌ను సన్మానించిన ల్యాబ్ టెక్నీషియన్లు

**నారాయణపేట జనవరి 04 (జనంసాక్షి) :** ఇటీవల గ్రామపంచాతీ ఎన్నికల్లో ల్యాబ్‌లో పనిచేస్తున్న వ్యక్తి వెంకటేష్ బోయిన్ పల్లి సర్పంచ్ గాఎన్నుకోబడిన ల్యాబ్ టెక్నీషియన్ మిత్రుడు వెంకటేష్‌ని ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షులు లాల్ నర్సింలు ,శివ కుమార్ శ్రీధర్ రెడ్డి శ్రావణ్ కుమార్ వసీం రాజు రాంగోపాల్ రెడ్డి రవికుమార్ హనుమంతరావు, ఘనంగా పూలమాల శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంలో తదితరులు పాల్గొన్నారు.

## హార్ట్ ఫుల్నెస్ ఆధ్వర్యంలో పరుగు పందెం పోటీలు

**ఖిల్లా ఘనపురం, జనవరి 04 (జనంసాక్షి)** ఖిల్లా ఘనపురం మండల కేంద్రం లోని హార్ట్ ఫుల్నెస్ ఆధ్వర్యంలో పరుగు పందెం పోటీలను దీర్ఘయువు ఆధ్వర్యంలో లో ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ పరుగు పందెం స్థానిక యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, 500 మీటర్స్ బాలికల విభాగంలో లో మొదటి బహుమతి ఎస్. నందు, కాగా రెండవ బహుమతి ఆర్. ప్రవంతి, మూడవ బహుమతి ఎం. నవ్య,500 మీటర్స్ పురుషుల విభాగంలో మెదటి స్థానం ఎం. రమేష్, రెండొవ బహుమతి కార్తీక్, మూడోవా బహుమతి జి. జగన్ వన్ కె. ఎం. పరుగు పందెం లో బాలికల విభాగం లో మొదటి బహుమతి చందన, రెండొవ బహుమతి శిరీష, మూడోవా బహుమతి నందిని, పురుషుల విభాగం లో మొదటి బహుమతి ఎం. శివ రెండొవ బహుమతి వి. ప్రవీణ్,మూడోవా బహుమతి జి. శ్రీరామ్, రెండు కిలోమీటర్స్ పరుగు పందెం లో ఎం. శివ రెండొవ బహుమతి రాజేష్, మూడోవా బహుమతి ఎస్. శ్రీను నాయక్, లకు ఈ సమావేశం ముఖ్య అతిధి గా హార్ట్ ఫుల్నెస్ జోనల్ కోఆర్డినేటర్ కృష్ణ రావు, లలిత పాల్గొని వారి చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం ఇటీవలే జరిగిన స్థానం సంస్థల సర్పంచ్ ఎన్నికల లో గెలుపొందిన అభ్యర్థులకు కూడా ఈ సందర్భంగా వారిని సత్కరించారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ ఆగారం పద్మమ్మ, ఉప సర్పంచ్ గోనెలా మంజుల, నాయకులు శ్యామా రాజు, దేవేందర్, ప్రకాష్, దీర్ఘయువు, రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.





## మనం కొంటున్న మటన్ సురక్షతమేనా?

- అధికారులు తనిఖీలు చేస్తున్నారా?

**జడ్చర్ల, జనవరి 04 (జనంసాక్షి) :** మాంసాహార ప్రియుల ఇళ్లల్లో ఆదివారం వచ్చిందంటే మటన్ గుమగుమలాడాల్సిందే. అయితే మనం కొంటున్న (తింటున్న) మటన్ మాంసాహారం సురక్షతమైన, ఆరోగ్యకరమైన దేనా? అధికారులు మటన్ నాణ్యతను తనిఖీలు చేస్తున్నారా అన్న ప్రశ్నలు కొనుగోలు దారుల్లో తలెత్తుతున్నాయి. ముఖ్యంగా జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో మాంసం విక్రయాలు భారీ స్థాయిలో జరుగుతుంటాయి. పట్టణంలో జాతీయ రహదారి సమీపంలో ఉండటం, రవాణా సౌకర్యాలు ఎక్కువగా ఉండడంతో ఇక్కడి మాంసం మార్కెట్ లు ఎప్పుడు రద్దీగా ఉంటాయి. అయితే కొనుగోలు దారుల ఆరోగ్య రక్షణ దృష్ట్యా అధికారులు తనిఖీలు చేస్తున్నారా అనే ప్రశ్న కొనుగోలు దారుల్లో మెదులుతోంది. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీ పరిధిలోని మటన్ మార్కెట్ లలో క్రమం తప్పకుండా అధికారులు తనిఖీలు నిర్వహించి మాంసం ప్రియుల ఆరోగ్యాలను కాపాడాలని కోరుతున్నారు.





# పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ప్లాస్టిక్ సర్జరీ

### రాష్ట్ర కోఆర్డినేటర్ గద్దె భాస్కర్

**వనపర్తి బ్యూరో జనవరి 04 (జనంసాక్షి) :** మెగా ప్లాస్టిక్ సర్జరీ శిబిరం, పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్, లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ గ్రీన్లాండ్స్, సేవా భారతి, మెర్సీ మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 23, 24,25 న స్క్రీనింగ్ టెస్ట్ లు నిర్వహించి, జనవరి 26 నుండి ఫిబ్రవరి 4వ తేదీ వరకు అవసరమైన వారికి ఉచితంగా ప్లాస్టిక్ సర్జరీ నిర్వహిస్తున్నట్లు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ గద్దె భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తెలంగాణ పోలీస్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ పి. మధుకర్ స్వామి, సహకారంతో గ్రహణ మొర్రి, కాలిన గాయాలతో అవయవాలు, చేతి వేళ్ళు వంకరాలు, జన్యుపర లోపంతో శరీరంపై విపరీతమైన వెంట్రుకలు పెరగడం వంటి సమస్యల నివారణకు అమెరికాకు చెందిన వైద్యులచే, హైదరాబాద్ ఓల్డ్ మల్లేపల్లి లోని సీతారాం బాగ్ డాక్టర్ ఈశ్వర్ చంద్ చారిటబుల్ హాస్పిటల్ లో సర్జరీలు చేయనున్నట్లు పేర్కొన్నారు. అవసరమైన వారు జనవరి 1 తేదీ నుండి 15వ తేదీ వరకు తమ పేరును 9542433427 నెంబర్ కు ఫోన్ ద్వారా తెలియజేసి నమోదు చేసుకోగలరని తెలిపారు.



# పేట - కొడంగల్ ఎత్తిపోతల ప్రజాభిప్రాయ సేకరణ దేశంలో చరిత్ర



**మక్తల్, జనవరి 04 (జనంసాక్షి) :** నారాయణ పేట జిల్లా రైతులకు సాగునీరు, త్రాగునీరు అందించే మక్తల్ – నారాయణ పేట – కొడంగల్ ఎత్తిపోతల పథకం ఏర్పాటు వలన పర్యావరణ ప్రభావము పై ఈ నెల 8 తేదీన దామరగిద్ద తండా లో చేపట్టే ప్రజాభిప్రాయ సేకరణ దేశంలో చరిత్ర సృష్టిస్తుందని జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా బిజ్వార్ లో తెలిపారు. జిల్లాలోని 95 శాతం మంది రైతులు స్వచ్ఛందంగా భూములు ఇస్తాం అని అంటున్నారంటే పర్యావరణానికి ఎలాంటి హాని లేదు కాబట్టే వారు ముందుకు వచ్చారని గుర్తు చేశారు. రైతుల మేలు కోరే ప్రజా ప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, జిల్లాలోని అన్ని సంఘాల నాయకులు, మేధావులు, విద్యావంతులు, జిల్లా ప్రజలు అందరూ తప్పకుండా హాజరు అయి ఈ ఎత్తిపోతల వలన పర్యావరణానికి ఎలాంటి నష్టం లేదు అని వ్యక్తిగత అభిప్రాయము ప్రజాభిప్రాయ సేకరణ లో తెలియచేయాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా సంబంధిత అధికారులు ఎత్తిపోతల డిపిఆర్ విడుదల చేయాలని కోరారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రులు వెంటనే అనుమతులు తెచ్చి యుద్ధ ప్రతిపాదికన పనులు పూర్తి చేసి జిల్లా రైతులకు సాగునీరు అందించాలని కోరారు. ఇప్పటికీ మూడు సంవత్సరాలు పూర్తి అయ్యాయి అని మిగిలింది ఇంకా ఒక సంవత్సరం మాత్రమే అని అన్నారు. మిగిలిన ఒక సంవత్సరం ఎన్నికల కోడ్ వచ్చే ప్రమాదం ఉంది కావున జిల్లా రైతులను గత ప్రభుత్వాలు మోసం చేసినట్లు ఈ ప్రభుత్వం కూడా కాలయాపన చేసి అసంపూర్తిగా ఎత్తిపోతలను మిగిల్చవద్దు అని అన్నారు. ఈ సమావేశంలో రైతులు చిన్న నర్సింహా, బడేసాబ్, గుడిసె మహేష్, మ్యాకలి వెంకటేష్ పాల్గొన్నారు.

# వీధిలైట్లు వేస్తున్న గ్రామ సర్పంచ్



**మల్దకల్ జనవరి 04 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని చర్లగార్లపాడు గ్రామంలో ఇటీవలే జరిగిన సర్పంచ్ ఎన్ని కలలో గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన జి.రాముడు సర్పంచ్ ప్రమాణ స్వీకారం అయిన తర్వాత మొట్టమొదటగా గ్రామాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లాలని లక్ష్యంలో భాగంగా ఆదివారం చర్లగార్లపాడు గ్రామంలో మొట్టమొదటిగా గ్రామంలో వీధుల్లో చీకటి ఉండడంతో గ్రామ వీధుల్లో విద్యుత్తు స్తంభాలకు లైట్లు వేసి వెలుగు నింపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటన్న గౌడ్, నాయకులు జమ్మన్న, ఈదన్న,కర్రెన్న,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ధనుష్ జ్ఞాపకార్థం పేదలకు రగ్గుల పంపిణీ



**జడ్చర్ల, జనవరి 04 (జనం సాక్షి) :** మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటకు చెందిన స్వర్గీయ పున్న ధనుష్ జ్ఞాపకార్థం ఆయన తల్లిదండ్రులు మాజీ వార్డు సభ్యులు పున్న సుధ కాశీ విశ్వనాథ్ ల మిత్ర బృందం ఆధ్వర్యంలో ఆదివారం పేదలకు రగ్గుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తమ కుమారుడు ధనుష్ జ్ఞాపకార్థం సమాజ సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తల్లిదండ్రులు తెలిపారు. ముందుగా వారి స్వగృహంలో ఏర్పాటు సంతాప, దశ దినకర్మ కార్యక్రమంలో ధనుష్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం చలిని తట్టుకునేందుకు వీలుగా పలువురు వృద్ధులకు, పేదలకు రగ్గులను అందజేశారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లా డుతూ ధనుష్ మా మధ్య లేకపోయినా అతని జ్ఞాపకాలు ఎప్పుడూ సజీవంగా ఉంటాయని, అతని పేరు మీద ఇలాంటి సేవా కార్యక్రమం చేయడం తమకు ఎంతో తృప్తిని ఇచ్చిందని, ప్రతి ఏటా ఇలాంటి సామాజిక కార్యక్రమా లను నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, కాశీ విశ్వనాథ్ మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు


**- కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు**

**శ్రీరంగాపూర్ జనవరి 04 (జనం సాక్షి)**

శ్రీరంగాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, కుమ్మరి గోవిందు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ మండల కమిటీలో నూతన కమిటీల గురించి రాబోయే ఎంపిటిసి జెడ్పిటిసి ఎలక్షన్లలో ఏ విధంగా ముందుకు వెళ్లాలి కార్యచరణ ఎలా ఉండాలి అని చర్చించి అక్కడికి విచ్చేసిన కార్యకర్తల నాయకుల అభిప్రాయాలు స్వీకరించారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షమ అభివృద్ధి గురించి చర్చించి అలాగే ఏదైనా ఇబ్బందులు ఉంటే ప్రజలకు ప్రతి ఒక్కరు అందుబాటులో ఉండాలని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇందిరమ్మ ఇండ్లు ఇతర సంక్షమ ఫలాలు ప్రజలకు అందేలా ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్త ప్రజలకు అందుబాటులో ఉండాలని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మరి గోవిందు, రామచందర్ , పురుషోత్తం యాదవ్, బహుజన్ రమేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల, జిల్లా అనుబంధ కమిటీ నాయకులు, యువజన, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా మన్నె కళ్యాణ్



**- జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వీరన్న గారి కృష్ణారెడ్డి**

**తూప్రాన్ జనవరి 04 (జనం సాక్షి) :** జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా మన్నే కళ్యాణ్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులుగా సంధ్యా రామకృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా వీరన్న గారి కృష్ణారెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికైనారని, రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఆశాదీపక్ రెడ్డి అన్నారు , ఆదివారం రోజు మసాయిపేట మండలంలో జిల్లా సర్పంచ్‌ల సమావేశంలో అధ్యక్షులు గా రాష్ట్ర సర్పంచుల వ్యవస్థాపక అధ్యక్షులు భూమన్న యాదవ్ రాష్ట్ర అధ్యక్షులు ఆశదీపక్ రెడ్డి ఏకగ్రీవంగా సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. జిల్లాలోని సర్పంచుల సమస్యలపై అనునిత్యం పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి ఎమ్మెల్యే నర్సారెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లాలోని వివిధ గ్రామాల సర్పంచ్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**నాగర్ కర్నూల్ జనవరి 04 (జనం సాక్షి)** బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో వెలిసిన శ్రీ అల్మేరల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాసం పురస్కరించుకొని ప్రత్యేకంగా గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు, తిరుప్పావై సేవా కాలం, పాశుర పఠనం, మహా మంగళారతి, ప్రత్యేక నైవేద్యాలు సమర్పణ తెల్లవారుజామున 5 గంటల నుండి ఈ మాసంలో ప్రతిరోజు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజ చార్యులు తెలిపారు. ఆదివారం నాడు పుష్యమి నక్షత్రం ఉండటంతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రాంత భక్తులు గోదా అమ్మవారి కృపా కటాక్షం పొందుటకు ధనుర్మాస పూజలు నెలరోజుల పాటు చేయుటకు 501 రూపాయి రుసుము చెల్లించి గోత్రనామాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. వారి పేరిట ప్రతిరోజు పూజలు నిర్వహించి ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు ప్రత్యేకంగా వేద ఆశీర్వచనం ఇవ్వనున్నట్లు తెలిపారు.

స్వామివారి అమ్మవారి కృపా కటాక్షలు పొందుటకు ధనుర్మాసం సువర్ణ అవకాశంగా భక్తులు వినియోగించుకో వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు జయంత్ కుమార్, శుక్ల, అరవిందు, చక్రపాణి ఆలయ సిబ్బంది ఆర్. శివకుమార్, బాబయ్య, ఈ ప్రాంత భక్తులు, మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు.

# గ్రామ అభివృద్ధికి సహకరించండి

**- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డితో సర్పంచ్ అబ్దుల్ రషీద్ భేటీ**



**ఊర్కొండ జనవరి 04 (జనం సాక్షి)** మండల పరిధిలోని ఊర్కొండ పేట గ్రామ సర్పంచ్ అబ్దుల్ రషీద్ గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పనులు,నూతనంగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ఆదివారం స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ను కలిసి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అబ్దుల్ రషీద్ మాట్లాడుతూ ఠాగూర్ తండా రోడ్డు,మౌలిక సదుపాయాలు గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం,డ్రైనేజీ పనులు కొరకు ఎమ్మెల్యేకు విన్నవించారు. తాగునీటి సమస్య వేసవి దృష్ట్యా గ్రామస్తు లకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. విద్యుత్ దీపాలు,వీధి దీపాల ఏర్పాటు,పాత విద్యుత్ తీగల మార్పుపై చర్చిం చారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని,గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమరచింతల శ్రీనివాసులు, నాగోజీ,అజహర్ తదితరులు పాల్గొన్నారు.

# మండలి చైర్మన్ వ్యాఖ్యలు సరికావు : పిఆర్‌టియు



**నారాయణపేట జనవరి 04 (జనం సాక్షి)**

ఉపాధ్యాయుల సమస్య పాలనపై శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరియినవి కాదని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు వై.జనార్ధన్ రెడ్డి ఆక్షేపించారు. ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆదర్శ బిఈడి కాలేజీలో జరిగిన సంఘం ఉట్కూరు మండల ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమావే శంలో పాల్గొన్న పిఆర్టియు జిల్లా అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పి. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు 4 గంటలకే వెళ్లిపోతున్నారని మండలి చైర్మన్ వ్యాఖ్యానించ్ డం సరికాదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ రద్దుచేసి పీఆర్సీని మంచి ఫిట్మెంట్తో ఇవ్వాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా నిన్నటి రోజున శాసనమండలిలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పలు అంశాలపై మాట్లాడుతూ ఉపాధ్యాయులు నాలుగు గంటలకే వెళ్ళిపోతున్నా రని అనడం సరైనది కాదు అని అన్నారు. ఉపాధ్యాయులు ప్రభుత్వము అనేక ఆర్థిక ప్రయోజనాలు ఇవ్వనప్పటికీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఖచ్చిత మైన సమయపాలన పాటి స్తూ పాఠశాలలను పరిర క్షస్తున్నారని అన్నారు. ఇలాం టి సందర్భంలో ఇలాంటి మాటలు మాట్లాడటం వల్ల ఉపాధ్యాయుల ఆత్మగౌర వము దెబ్బతింటుందని గుత్త సుఖేందర్ రెడ్డి వారి వ్యాఖ్య లను వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ఉట్కూరు మండల అధ్యక్షులు గోవర్ధన్ ప్రధాన కార్యదర్శి నర్సింహా రెడ్డి, నారాయణ పేట మండలం అధ్యక్షులు ఏం రఘువీర్, దామర్ గిద్ద మండలం అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, ఉట్కూర్ గౌరవ అధ్యక్షులు ఫజల్,రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు సభ సుల్తానా, మహిళా అధ్యక్షులు శ్రీ విద్యా, సుజాత, ఆనంద్,మహేష్, గోపాల్, ఆంజనేయులు, భాస్కర్, సత్యపాల్,విక్టర్ పాల్, ప్రసాద్,శశిరేఖ,శశిదర్, సాయప్ప, రాములు, రేనమ్మ, రజిత, ఇందిరా దేవి,ఖాసీం,డేవిడ్ స్వరూప్ రాజ్,మహేష్,వెంకటప్ప,సాయిలు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు మహిళల భద్రతే లక్ష్యం

**- జిల్లా వ్యాప్తంగా షీ టీమ్ పత్యేక అవగాహన**



**గద్వాల నడిగడ్డ, జనవరి 04 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లాలో బాలికల భద్రతను ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని, జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గద్వాల షీ టీమ్ అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఈ క్రమంలో గద్వాల పట్టణంలోని గవర్నమెంట్ గర్ల్స్ బీసీ హాస్టల్ లో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవ్ టీజింగ్,మహిళలపై వేధింపులు, పబ్లిక్ ప్రదేశాలలో ఎదురయ్యే ప్రమాదాలు,వాటిని ఎలా గుర్తించాలి, వాటినుంచి ఎలా రక్షించుకోవాలి అనే అంశాలపై విద్యార్థులకు సవివరంగా వివరించారు. బస్ స్టాండ్లు,రైల్వే స్టేషన్లు, స్కూళ్లు,కళాశాలలు వంటి జనసంచార ప్రాంతాల్లో మహిళలను వేధించే వ్యక్తులను గుర్తించడంలో షీ టీమ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. వేధింపులకు గురయ్యే సందర్భంలో విద్యార్థులు ఎటువంటి సంకోచం లేకుండా వెంటనే షీ టీమ్ హెల్ప్‌లైన్ 8712670312 ను సంప్రదించాలని అధికారులు సూచించారు. ఈ విధముగా కాల్ చేసిన వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచుతాము అని తెలిపారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, ఇప్పటికే పలువురిపై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకున్నట్లు షీ టీమ్ తెలిపింది.జిల్లా పోలీస్ శాఖ బాలికలు, మహిళల భద్రత, గౌరవ పరిరక్షణను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటో ందని, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులో మరింతగా విస్తరించనున్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ శేషన్న, పి.సి.లు హనుమంతు, యశ్వంత్, దివ్య వాణి, హాస్టల్ వార్డెన్ ప్రమీల, స్టాఫ్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

# తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో వనపర్తి మున్నూరు రవీందర్ పోటీ

**వనపర్తి బ్యూరో జనవరి 04 (జనం సాక్షి) :**

తెలంగాణ రాష్ట్ర బార్ అసోసియేషన్ ఎన్నికలలో, బార్ కౌన్సిల్ సభ్యుడిగా వనపర్తి జిల్లాకు చెందిన సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్ పోటీలో ఉన్నారు. ఈ సందర్భంగా సీనియర్ మున్నూరు రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ బార్ అసోసియేషన్ కౌన్సిల్ సభ్యుడిగా న్యాయవాదులు తమ కర్తవ్యాన్ని సంక్షమం కోసం, దీర్ఘంగా ఉన్న డిమాండ్ల కోసం తమను గెలిపించాలని, ఆయన విజ్ఞప్తి చేశారు. బార్ కౌన్సిల్ సభ్యుడిగా తమను గెలిపిస్తే న్యాయవాదుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని, హామీ ఇచ్చారు. అంతేకాక న్యాయవాదుల సంక్షమ కోసం 5 అజెండాలతో ముందుకు వచ్చారు. మల్టీ స్పెషల్ హాస్పిటల్,ప్రతి నెల జూనియరు న్యాయవాదులకు 20 వేల రూపాయల స్టైఫాయిడ్ 5 సం.రాల వరకు, ఇళ్ల స్థలాలు, పారదర్శకంగా లెక్కలు, బారు కౌన్సిల్ నుండి 10 లక్షల ఇన్సురెన్స్, అంతేకాక న్యాయం కోసం వస్తున్న దివ్యాంగులు, పేద బడుగు బలహీనవర్గాల తన వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తానని, తన బాధ్యతను నిర్వర్తిస్తూ బార్ కౌన్సిల్లో




న్యాయవాదుల సమస్యలతో పాటు అనేక సమస్యల పైన తన పోరాటం కొనసాగిస్తానని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని న్యాయవాదుల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని వెల్లడించారు. తెలంగాణలోని యువతి యువకులకు న్యాయవాద వృత్తిలో మహిళలతో పాటు యువకులకు సమాన అవకాశాలు కల్పిస్తామని వారి సమస్యలను పరిష్కరిస్తూ వాళ్ల సంక్షమం కోసం తాను కట్టుబడి పని చేస్తానని పేర్కొన్నారు. న్యాయవాద వృత్తిలో జవాబు దారి విధానంలో ఉండే విధంగా పనిచేస్తూ తోటి న్యాయవాదులకు సమాన న్యాయం చేస్తానని వెల్లడించారు. ఈ సందర్భంగా తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడిగా తనను గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రంలోని న్యాయవాదులకు న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అంతేకాక వనపర్తి బార్ కౌన్సిల్ సభ్యులు తనను ఏకగ్రీవంగా ఎన్నుకొని తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడిగా పోటీల్లో నిలబెట్టిన వనపర్తి బార్ కౌన్సిల్ సభ్యులకు న్యాయవాదులకు ఇతర తెలంగాణలోని న్యాయవాదులకు ఆయన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. బార్ కౌన్సిల్ సభ్యుడిగా తనను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థిని ప్రహర్ష ఎంబీబీఎస్ చదువుకు అండగా మర్రి జనార్దన్ రెడ్డి

**నాగర్ కర్నూల్ జనవరి 04 (జనం సాక్షి)**



వరుసగా ఎంబీబీఎస్ విద్యార్థిని ప్రహర్షకు తన వీజే ట్రస్ట్ ద్వారా ఆదివారం నాడు రెండో సంవత్సరం ఫీజు రూ.75 వేలు ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే మర్రి. జనార్దన్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ని యోజకవర్గంలో పెంట్లవెల్లి మండలం జెట్ ప్రోలు గ్రామానికి చెందిన సులిగురి ఉషమ్మ, వెంకటయ్య దంపతుల కుమార్తె ప్రహర్ష కు నారాయణ పేట్ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు రావడంతో ఆర్థిక ఇబ్బందులు వల్ల తమ కుమార్తెను చదివించలేకపోతున్నాం అని గత ఏడాది సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడంతో మాజీ ఎమ్మెల్యే మర్రి. జనార్దన్ రెడ్డి చూసి వెంటనే వారి వివరాలు తెలుసుకొని తన చారిటబుల్ ట్రస్టు ద్వారా అ అమ్మాయి ఎంబీబీఎస్ చదివిస్తున్నాడు. వరుసగా ఆదివారం మళ్లీ రెండో సంవత్సరం ఫీజుకు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎంబీబీఎస్ చదువు పూర్తి అయ్యే వరకు ఇంకా రెండు సంవత్సరాల ఫీజు తన ట్రస్ట్ ద్వారానే చెల్లిస్తా అని అమ్మాయికి భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా ద్వారా తమ విన్నపాన్ని తెలుసుకొని తమ కుమార్తెను ఎంబీబీఎస్ చదివిస్తున్న మర్రి జనార్దన్ రెడ్డికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని విద్యార్థిని తల్లిదండ్రులు తెలిపారు.

# అంబేద్కర్ నగర్ కాలనీ అభివృద్ధి లక్ష్యం

**- వార్డు సభ్యులు - జంగిలి సునీత ఆనంద్**



**వెల్దండ జనవరి 04 (జనం సాక్షి) :** వెల్దండ మండల కేంద్రంలోని 4 వార్డులో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని శుభ్రత పరిశుభ్రత అనే నినాదంతో నాలుగో వార్డ్ సభ్యురాలు జంగిలి సునీత ఆనంద్, నాలుగో వార్డ్ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆదివారము ఈదమ్మ, దేవాలయము పరిసర ప్రాంతంలో జెసిబి సహాయంతో సొంత డబ్బులతో ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయడం జరిగింది. 4 వార్డు ప్రజలు నా మీద నమ్మకంతో నన్ను గెలిపించేందుకు కృతజ్ఞతా భావంగా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షమము కొరకు పాటుపడుతూ, ప్రజల సూచన సూచనలు పాటిస్తూ నాలుగో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా వీధిలైట్లు, డ్రైనేజీ, మరియు ప్రజలకు ఎలాంటి అసౌకర్యము కలగకుండా నిత్యము ప్రజలతో ఉండి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ముందుకు వెళ్తానని ఈ సందర్భం గా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు జంగిలి యాదగిరి, ఈదులపల్లి జగన్, పెద్ద ఆంధ్రయ్య, జంగిలి ప్రభుదాస్, జంగిలి శీను, జంగిలి తిరుపతయ్య, గోరేటి రాజు, టైలర్ వెంకటయ్య, గోరటి బొందయ్య, అంజయ్య, జంగిలి వెంకటయ్య, మట్ట బుచ్చయ్య, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# యడ్మ సత్యంను కలసిన పోతేపల్లి సర్పంచ్ తగుళ్ల కొండల్ యాదవ్

**వెల్దండ జనవరి 04 (జనం సాక్షి)**

ఇటీవల కాలంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పోతేపల్లి గ్రామ పంచాయతీకి నూతనంగా సర్పంచ్‌గా ఎన్నికైన తగుళ్ల కొండల్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అలాగే వార్డు మెంబర్స్ అశోక్ కుమార్,అంచ కృష్ణ గౌడ్,రవి గౌడ్, మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. సత్యం గారు వారికి ప్రజల సంక్షమంపోతేపల్లి అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేయాలని శుభాకాంక్షలు తెలియజేశారు.





## ఘనంగా నరసింహా గౌడ్ జన్మదిన వేడుకలు

**అమీన్పూర్, జనవరి 04 (జనం సాక్షి) :** జన్మదిన వేడుకలకు ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించాలని అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం బీరంగూడ సోమవారం సంతలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరమైన మాట్లాడుతూ జన్మదిన వేడుకలకు జరుపుకునే వారు ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తన సూచనల మేరకు అభిమానులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారన్నారు. అలాగే పేద విద్యార్థుల కోసం నోటు పుస్తకాలు అందిస్తున్నామన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం



**హుస్నాబాద్ జనవరి 04 (జనం సాక్షి)**
అక్కన్నపేట మండలం రామవరం గ్రామంలో 1990-91 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న కొండాపూర్ నివాసి బాకీ రవీందర్ గత నెల 25వ తేదీన మృతి చెందారు. ఈ విషాద వార్త తెలుసుకున్న ఆయనతో పాటు 35 సంవత్సరాల క్రితం చదువుకున్న సహపాఠులు అందరూ కలిసి, తమ మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలనే ఉద్దేశంతో తలా కొంత మొత్తాన్ని సమీకరించారు. ఈ సందర్భంగా బాకీ రవీందర్ కుటుంబాన్ని కలిసి పరామర్శించి, మొత్తం రూ.30,000/-లను సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లాస్‌మేట్స్ తరపున గజ్జల రవీందర్, కె.శ్రీనివాసచారి, గుండా రవి సెట్,బి. కిషన్ నాయక్ (టీచర్), ఆర్. కనక రాములు,కే. రాజేశం,ఏ. బాల్ రెడ్డి,బి. కిషన్ (డీలర్) తదితరులు పాల్గొన్నారు. 35 ఏళ్ల స్నేహాన్ని నిలబెట్టుకుంటూ, మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన సహపాఠుల సేవాభావాన్ని గ్రామస్తులు అభినందించారు.

## నూతన సర్పంచులకు సన్మానాలు

**రాయికోడు, జనవరి 04 (జనం సాక్షి)**
మండల పరిధిలోని రాయిపల్లి గ్రామ సర్పంచ్,కాశీ బసవరాజ్ పటేల్ కు రాయికోడులోని సాయి సిద్దేశ్వర ఫర్టిలైజర్ ప్రొప్రైటర్ మల్లికార్జున్ పాటిల్ ఆదివారం శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని హులిగేర గ్రామ సర్పంచ్ నర్సింలు యాదవ్ జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ సెట్కారును శాలువా పూలమాలతో తన పంచాయతీ సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని ఔరంగ నగర్ గ్రామ సర్పంచ్ గా టిఆర్ఎస్ తరఫున గెలుపొందిన పెద్ద గొల్ల లక్ష్మ శంకర్‌ను ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లు పాటిల్, సాయి, మాజీ సర్పంచ్ సిద్దన్న, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు చేవెళ్ల విఠల్,ప్రధాన కార్యదర్శి శంకర్, సర్పంచులు బసవరాజ్ పటేల్, మాజీ సర్పంచ్ నాగార్జున నాయకులు పీజీ నరేష్ పాల్గొన్నారు.



# విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

– డాక్టర్ జి చిన్నారెడ్డి



**వనపర్తి బ్యూరో జనవరి 04 (జనం సాక్షి)**
మారుతున్న విద్యా విధానంలో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.జిల్లెల్ల చిన్నారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఒక ప్రైవేట్ బ్యాంకిట్ హాల్లో జరిగిన రామన్ ఐఐటి టాలెంట్ టెస్ట్ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రానున్న తరానికి అత్యున్నతమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని,విద్యను అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. ఉన్నత చదువులు అభ్యసించిన విద్యార్థులు మన కన్న నేలకు సేవలందించాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా విద్యార్థులు క్రమశిక్షణ,సంస్కారం అలవరచుకో వాలని వివరించారు. టాలెంట్ టెస్టును నిర్వహించిన డి.రాములు యాదవ్‌ను చిన్నారెడ్డి అభినందించారు. అతిథులుగా పాల్గొన్న మాజీ జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి, ప్రజావైద్యశాల డైరెక్టర్ డా.మురళీధర్, సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ పిల్లలు తమకు ఇష్టమైన రంగాలలో రాణించాలని సూచించారు. అనంతరం విజేతలైన దాదాపు 50 మంది విద్యార్థులకు చిన్నారెడ్డి బహుమతి ప్రదానం చేశారు. ఈనాటి కార్యక్రమంలో రాజకీయ నాయకులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్,నందిమల్ల యాదయ్య, ఉపాధ్యాయులు బైరోజు చంద్ర శేఖర్,ఎం.ఎ సత్తార్,గంధం నాగరాజు,దేశి రమాదేవి, ప్రవీణ్, భాస్కర్, రాజేంద్రప్రసాద్ చారి,షఫీ, మద్దిలేటి, విజేతలు ,విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**సదాశివపేట జనవరి 04 (జనం సాక్షి)**
సదాశివపేట పట్టణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీరశైవ సమాజం సదాశివపేట అధ్యక్షులు చీల మల్లన్న, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం పాల్గొని వారి చేతులమీదుగా క్యాలెండర్ ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సంక్షేమ సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మినగాండ్ల వెంకటేశం, కోశాధికారి జగదీశ్వర్, సలహాదారులు కిష్టయ్య, మనయ్య, ముఖ్య కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, సురేష్, అనిల్, ప్రవీణ్, అనిల్, శ్రీను, నరేష్, రవి, శంకర్ మరియు మున్నూరు కాపు సంక్షేమ సంఘం కుటుంబ సభ్యులు పాల్గొని నూతన క్యాలెండర్ ఆవిష్కరణ విజయవంతం చేయడం జరిగింది.

# గొల్లపల్లి-చీర్కపల్లి రిజర్వాయర్ ప్రజా అభిప్రాయం సేకరించి నిర్ణయించాలి



**- సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్ డిమాండ్**

**రేవల్లి, జనవరి 04 (జనం సాక్షి)**
గొల్లపల్లి చీరకపల్లి రిజర్వాయర్ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఆరో రోజు నిరసన కొనసాగుతున్న సందర్భంగా సిపిఎం వనపర్తి జిల్లా కమిటీ బృందం ఏదుల మండలం గొల్లపల్లి – చీర్క పల్లి రిజర్వాయర్ నిర్మాణం చేయాలని ప్రభుత్వాలు ఆలోచన చేస్తున్న క్రమంలో మూడు గ్రామాల ప్రజల అభిప్రాయం, ప్రజాప్రతినిధుల అభిప్రాయం తెలుసుకోవడం కోసం సిపిఎం వనపర్తి జిల్లా బృందం చీర్కపల్లి, గొల్లపల్లి, చెన్నారం, ఏదుల రిజర్వాయర్ ప్రాంతాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఏదుల రిజర్వాయర్ కు లింకుగా చీర్కపల్లి –గొల్లపల్లి రిజర్వాయర్ ను నిర్మించాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం మూడు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి, నూటికి 90 శాతం జనాభా అభిప్రాయం సేకరించి 90% మెజార్టీ ప్రజల అభిప్రాయం పరిగణంలో తీసుకొని రిజర్వాయర్ నిర్మాణం అంశంలో నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ప్రజల అభిప్రాయానికి భిన్నంగా ఉంటే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ప్రజాభిప్రాయము రిజర్వాయర్ అంశంలో నిర్ణయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి. బాల్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పరమేశ్వర్ చారి, నాయకులు మండ్ల బాలస్వామి, రాజశేఖర్ పాల్గొన్నారు.



సుమన్ షోటోకన్ కరాటే అకాడమిక్ ఆధ్వర్యంలో

## బెల్ట్ గ్రీటింగ్ టెస్టులు

- ఎస్సై హిమబిందు బెల్టులు ప్రధానం

**శ్రీరంగాపూర్ జనవరి 04 (జనం సాక్షి)**
సుమన్ షోటోకన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రీటింగ్ టెస్టులు ఆదివారం నిర్వహించారు. ఇందులో బాల బాలికలు విభాగంలో నయన, సాయి సుజన్, రోహిత్ నాయక్ ,నిత్యశ్రీ సిద్ధార్థ, శ్రీధర్ ,జశ్విత ,సాత్విక, దర్శిక,జతిన్ ,కలర్ బెల్ట్ లో ఉత్తీర్ణత సాధించారని, బ్లాక్ బెల్ట్ విభాగంలో రంగస్వామి, ధనుష్‌కు కన్ఫర్మేషన్ బ్లాక్ బెల్ట్ లో ఉత్తీర్ణత సాధించిన వారికి శ్రీరంగాపురం ఎస్ఐ. హిమబిందు బెల్టులు బహుమతిగా అందజేశారని, కరాటే ఇన్స్పెక్టర్ భీష్మనాథ్ సన్మానించి నగదు రివార్డును అందజేశారని కరాటే మాస్టర్ శ్రీనివాసులు తెలిపారు.

## 35 క్వింటాల బియ్యం స్వామి వారికి సమర్పణ

**మల్దకల్ జనవరి 04 (జనం సాక్షి) :** మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గతంలో జరిగిన బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారికి వచ్చిన బియ్యము,కందిపప్పు ఆదివారము పూజార్లు లెక్కించగా35 క్వింటాల బియ్యము, క్వింటాం కందిపప్పుస్వామివారికి భక్తులు సమర్పించినట్లు దేవాలయం అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పట్వారి ప్రాణాలు ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి, అరవిందరావు,బాబురావు, చంద్రశేఖరరావు,సీతా రామిరెడ్డి,మధుసూదన్ రెడ్డి,కొంకతి నరేందర్, పూజా రులు నరసింహా, నాగన్న,కొండికాళ్ళు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల హామీ నెరవేర్చిన లింగారెడ్డిపేట సర్పంచ్ పెంట గౌడ్





**- మేడారం జాతరకు 300 మంది ప్రయాణం**

**తూప్రాన్ జనవరి 04 (జనం సాక్షి)**

మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట గ్రామ సర్పంచ్ పెంట గౌడ్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా మేడారం సమ్మక్కఉసారక్క జాతరకు గ్రామానికి చెందిన 300 మందిని ఆరు బస్సులు, రెండు కార్లలో మొక్కు చెల్లించుకున్నట్లు లింగారెడ్డిపేట సర్పంచ్, తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు శివగౌని పెంట గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మేడారం జాతరలో 79 కిలోల నల్ల బంగారంతో తులాభారం వేయడం జరిగిందని ఆయన మీడియాతో వెల్లడించారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని క్రమంగా అమలు చేస్తానని, రానున్న రోజుల్లో గ్రామాభివృద్ధి, సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతానని తెలిపారు. తనను గెలిపించిన లింగారెడ్డిపేట గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని ఈ సందర్భంగా పెంట గౌడ్ హామీ ఇచ్చారు.



## పురపాలక సంఘ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం

**హుస్నాబాద్,జనవరి 04 (జనం సాక్షి)**

పట్టణ పాత్రికేయులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు తెలియజే యునది ఏమనగా, రేపు ఉదయం 11 గం టలకు హుస్నాబాద్ పురపాలక సంఘ కార్యా లయంలో అన్ని రాజకీయ పార్టీల నాయ కులతో అఖిలపక్ష సమావేశం నిర్వహిం చను న్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశానికి పట్టణంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరుకావాల ని, అలా గే మీడియా మిత్రులు కూడా సమావే శానికి హాజరై సహకరించాలని ఆయన కోరారు.

## సీఐటియు 18వ అఖిల భారత మహాసభలో క్రౌన్ బీర్ ప్రతినిధులు

**కొండాపూర్ జనవరి 04 (జనం సాక్షి)**

విశాఖపట్నంలో సీఐటీయూ 18వ ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ మహాసభలకు క్రౌన్ బీర్ యూనియన్‌కు చెందిన ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ మహాసభల్లో క్రౌన్ బీర్ యూనియన్ జనరల్ సెక్రటరీ పరమేష్, వైస్ ప్రెసిడెంట్ సుధీర్ రెడ్డి, కోశాధికారి శ్రీధర్ గౌడ్‌తో పాటు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఎర్రోళ్ల రవి, రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శివయ్య, నాయిని రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భం గా కార్మికుల సమస్యలు, హక్కుల పరిరక్షణ, యూనియన్ బలోపేతం, భవిష్యత్ కార్యా చరణపై విస్తృతంగా చర్చించారు. దేశ వ్యాప్తంగా కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సవాళ్లపై నేతలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. కార్మిక ఐక్యతతోనే సమస్యలకు పరిష్కారం సాధ్యమని ఈ మహాసభలో నేతలు పిలుపునిచ్చారు. ఈ మహాసభలు కార్మిక ఉద్యమానికి దిశానిర్దేశం చేయడంలో కీలకంగా నిలిచాయని యూనియన్ ప్రతినిధులు పేర్కొన్నారు.



## వీరశైవ సమాజం క్యాలెండర్ ఆవిష్కరణ



**సదాశివపేట జనవరి 04 (జనం సాక్షి)**

పట్టణంలోని సిద్దాపూర్ కాలనీ వీరశైవ సమాజం ఆధ్వర్యంలో ప్రచురించిన నూతన క్యాలెండర్‌ను ఆదివారం శివయోగి శివచార్య మహాస్వామి తంగడపల్లి, వీరశైవ సమాజం రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడు అందరివాడని, అందరిలో ఆధ్యాత్మిక చింతన కలిగిన నాడు సమాజం అభివృద్ధి చెందుతుం దన్నారు. అనంతరం సమాజం అభివృద్ధికి కృషి చేస్తున్న కమిటీ సభ్యులను వారు అభినందించారు. మహిళా కమిటీ అధ్యక్షులుగా మునిపల్లి మమత, ప్రధాన కార్యదర్శిగా మాచాడపల్లి వైష్ణవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వీరేశైవ సమాజం సభ్యులు అమ్మిశెట్టి జయప్రకాష్, గంధిక రాజు, వినోద్, బిఆర్ఎస్ నాయకులు నాగుల విజయ్ కుమార్, అవినాష్, చంద్రకాంత్, కమిటీ సభ్యులు మునిపల్లి మధు, సురేందర్, కళ్యాణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా కళ్యాణ్ ఎన్నిక



**- వర్కింగ్ ప్రెసిడెంట్ గా మాసయ్యపేట కృష్ణారెడ్డి**

**వెల్దుర్తి జనవరి 04 (జనం సాక్షి)**

జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల్ పిటి కోనేపల్లె సర్పంచ్ మన్నె కళ్యాణ్ ఈకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నాడు మాసాపేట మండలంలోని సఫ్రాన్ రిసార్ట్లో అధ్యక్ష ఎన్నికలు జరగగా జిల్లా అధ్యక్షునిగా కళ్యాణ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కృష్ణారెడ్డి ఉపాధ్యక్షుడిగా మంగళపర్తి సర్పంచ్ సంధ్య రామకృష్ణారావు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలు రాష్ట్ర సర్పంచుల వ్యవస్థాపకుడు భూమయ్య యాదవ్ రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఆశా దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. సర్పంచ్ల ఫోరం ఎన్నికలు రాష్ట్రవ్యాప్తంగా సర్పంచుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి వారి సమస్యలను తీరుస్తానని రాష్ట్ర అధ్యక్షుడు ఆశా దీపక్ రెడ్డి అన్నారు.

అధ్యక్షుడు మన్నె కళ్యాణ్ మాట్లాడుతూ చిన్న వయసులో సర్పంచ్ నైన నన్ను జిల్లా పురం అధ్యక్షునిగా ఎన్నుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని జిల్లాలోని గ్రామ పంచాయతీల సమస్యలు తీర్చడంలో ముందుంటా నన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల పురం వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మాసాయిపేట మాజీ ఎంపీటీసీ సిద్ధరాములు గౌడ్, ఉదండపురం నర్సింలు, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నర్సింలు సర్పంచులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఎల్‌ఓసి అందజేసిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**సదాశివపేట జనవరి 04 (జనం సాక్షి)**

పట్టణంలోని సిద్దాపూర్ కాలనీ 6వ వార్డు చెందిన గౌరీ జస్వంత్ సింగ్ (7) కడుపులో ఇన్ఫెక్షన్ తో బాధపడుతు చికిత్స కోసం ఆర్థిక సోమత లేకపోవడంతో, ఈ విషయాన్ని వార్డు తాజా మాజీ కౌన్సిలర్ గుండు రవి నిర్మల జగ్గారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. నిర్మల జగ్గారెడ్డి వెంటనే స్పందించి 1,50.000 ఎల్‌ఓసిని బాధిత కుటుంబ సభ్యుల కు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు పట్లూరి నాగరాజుగౌడ్, లక్ష్మ ప్రసన్నా శంకర్ గౌడ్, వజిద్, రాయపాడు రమేష్, మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పట్నం సుభాష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, కోడూరి శరత్, తుకారం,నాయకులు పాల్గొన్నారు.

## అబాకాస్‌లో ఉత్తమ ప్రతిభ

**- రాష్ట్ర స్థాయికి .. ఎంపిక**

**పాపన్నపేట, జనవరి 04 (జనం సాక్షి)**

ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి అబాకస్ పరీక్షలో పాపన్నపేట శ్రీ విద్య పాఠశాల విద్యార్థులు విద్యా నైపుణ్యం ప్రదర్శించి ఐదు విభాగాలలో జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో విశ్వం ఎడ్యూటెక్ ఆధ్వర్యంలో జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ లో ఆదివారం ఉమ్మడి జిల్లా స్థాయి పరీక్షలు నిర్వహించారు. ఇందులో ఉమ్మడి జిల్లా నుంచి 42 పాఠశాల లకు చెందిన 884 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈపోటీ పరీక్షలో శ్రీ విద్య పాఠశాల పాపన్నపేటకు చెందిన హార్దిక్ రామ్ స్టార్ జూనియర్ స్థాయి పరీక్షలో ప్రథమ ర్యాంకు,హేమాన్ ద్వితీయ ర్యాంకు సాధించారు. స్టార్ జూనియర్ లెవెల్ తృతీయ లో రోహిత్ ప్రథమ ర్యాంకు సాధించాడు.జూనియర్ లెవెల్ ఒకటి లో శ్రీజ ప్రథమ ర్యాంకు సాధించింది. జూనియర్ లెవల్ రెండవ లో షిజా తనాయి ప్రథమ ర్యాంకు సాధించింది. సీనియర్ లెవెల్ రెండవ లో వర్షిణి పాటిల్ తృతీయ ర్యాంక్ సాధించినట్లు ప్రిన్సిపాల్ రవీందర్ తెలిపారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో అబాకస్ పరీక్షల్లో శ్రీ విద్యా పాఠశాల విద్యార్థులు ఐదు విభాగాలలో ర్యాంక్‌లు సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు వెల్లడించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ రవీందర్,కరస్పాండెంట్ నిటలాక్షప్ప,సుమన్,ఉపాధ్యాయ బృందం .. ప్రియాంక,దుర్గా,అనురాధ,స్రవంతి,వనజ,పల్లవి లు అభినందించారు.

## పరిశ్రమను వ్యతిరేకిస్తూ మానవ హక్కుల సంఘం ఫిర్యాదు

**న్యాల్ కల్, జనవరి 04 (జనం సాక్షి)**

మండలంలోని మల్గి గ్రామ శివారులో ఏర్పాటు చేయనున్న రసాయన పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తూ రాష్ట్ర మానహ హక్కుల సంఘం ప్రతినిధులు స్థానిక తహసిల్దార్ ప్రభుకు వినతి పత్రాన్ని అందజేశారు. శనివారం మల్గి గ్రామంలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి మానవ హక్కుల సంఘం రాష్ట్ర చైర్మన్ నవోదయ సిద్దు, ప్రతినిధులు బాబురావ్, కుమార్, ఆనంద్, ఓం ప్రకాష్, దిలీప్, తదితరులు హాజరై తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. పంచ భూతాలను హరించే పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతులు ఇవ్వడం, జిల్లా ఉన్నతాధికారులు ప్రజారోగ్యాన్ని, పర్యావరణాన్ని పరిరక్షంచేందుకు ఎంత మాత్రం చొరవ చూపకుండా పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన చర్యలకు దృష్టి సారించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు సంఘం ప్రతినిధులు స్పష్టం చేశారు.





## ప్రతిభ చాటిన విద్యార్థులకు చర్లపల్లి అదనపు కలెక్టర్ ఆర్థికసాయం

**న్యాల్ కల్, జనవరి 04 (జనం సాక్షి)**
విద్యాభ్యాసంలో ప్రతిభ చాటిన పలువురు విద్యార్థులకు అదనపు కలెక్టర్ రాములు ఆర్థిక సహాయాన్ని అందించారు. మండలంలోని మిర్జాపూర్ (బి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..1996 నుండి 2002 వరకు సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహించిన రాములు (ప్రస్తుతం అదనపు కలెక్టర్) గ్రూప్ వన్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించి అదనపు కలెక్టర్‌గా బాధితలను స్వీకరించారు. ప్రస్తుతం హైదరాబాదులోని చర్లపల్లి ప్రాంతంలో అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయుడిగా కొనసాగుతూ.. అదనపు కలెక్టర్ గా విధుల్లో చేరడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ.. పాఠశాలలో మెరుగైన విద్యాభ్యాసం కనబరిచిన ముగ్గురు విద్యార్థినులకు 2025 విద్యా సంవత్సరంలో రూ:10000, 5000 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించి ప్రోత్సహిస్తానని ప్రకటించారు. ఈ మేరకు పదవ తరగతిలో ప్రతిభ చాటిన విద్యార్థిని సాదియా నోషిన్ కు రూ:10000, నవీన్, జివేదులకు రూ:5000 చొప్పున అందజేశారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందజేసే కార్యక్రమాన్ని ప్రతి ఏటా కొనసాగించనున్నట్లు తెలిపారు. అనంతరం న్యామతాబాద్ గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి విద్యార్థులకు అల్పాహారం కోసం రూ:10000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజ్ కుమార్, ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, శ్రీకాంత్, భాస్కర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## 2 ఏళ్లలో నారాయణపేట - కొడంగల్ ప్రాజెక్టు పూర్తి

సీఎం దగ్గర ప్రాధేయ పడ్డానని వివరించారు. రూ.4500 కోట్లతో మక్తల్–నారాయణపేట– కొడంగల్ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేయాలనే సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ముందుకెళ్తున్నారని తెలిపారు. జీవో 333 మిగతా ప్రాంత రైతులకు వరప్రదాయిని అయ్యిందన్నారు. ఈ ప్రాజెక్ట్‌లో భూములు కోల్పోయిన రైతులు డబ్బులు వృధా చేయకుండా మళ్ళీ భూమి కొనుక్కోండని వారికి సలహా ఇచ్చారు. గతంలో లాగా కాకుండా ఇప్పుడు డబ్బులు ఇచ్చాకే ప్రాజెక్ట్ నిర్మాణం చేపడుతున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం 30కు. మోటార్ల దూరంలో ఉన్న కృష్ణా నది నుండి నీళ్లను లిఫ్ట్ చేసే అవకాశం ఉన్నా కమిషన్ల కోసం 330 కి.మీటర్ల దూరం తిప్పి నీళ్లను తెచ్చే ప్రయత్నం చేశారని విమర్శించారు. ఆంధ్రాలో సర్ ఆర్థర్ కాటన్ లాగా మక్తల్ –నారాయణపేట– కొడంగల్ ప్రాజెక్టుతో రేవంత్ రెడ్డి కూడా ఈ ప్రాంతంలో నిలిచి పోతార నియన్నారు. ఈ ప్రాజెక్టు కోసం పోరాటం చేసిన నేను భూ నిర్వాసితులకు చెక్కులు ఇచ్చే గొప్ప అవకాశం దక్కిం దని తెలిపారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వరి వేస్తే సిరి అని నిరూపించామన్నారు. ప్రతి పేదవాడికి 6 కిలోల సన్న బియ్యం, వరి కి గిట్టు బాటు ధర కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. ఈ జిల్లాలో ప్రతి గ్రామానికి బీ.టీ రోడ్డు వేయించే బాధ్యత నాదని తెలిపారు. రూ. 210 కోట్లతో మక్తల్–నారాయణపేట 4 లేన్ రోడ్డు పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. విద్య, ఉద్యోగం, అభివృద్ధి,సంక్షేమంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకుడు శివ కుమార్ రెడ్డి,అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, ఆర్.డి.ఓ రామచంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## సదాశివపేట మండలంలో బిఆర్ఎస్‌కు భారీ షాక్

ఆహ్వానిస్తూ, సదాశివపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరిని కలుపుకొని పనిచేస్తామని తెలిపారు. అనంతరం పిఏసిఎస్ మాజీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తో కలిసి పనిచేశానని, పార్టీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశానన్నారు. తన సొంత ఖర్చులతో పార్టీ కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. ఇంత చేస్తున్న మండల నాయకత్వం, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనకు గుర్తింపు ఇవ్వకపోవడం పై ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో గ్రామంలో తాము చెప్పిన వ్యక్తికి పార్టీ సపోర్ట్ ఇవ్వకపోవడం బాధాకరమని, మధ్యలో వచ్చిన వ్యక్తులకు ప్రాధాన్యత ఇస్తున్నారని, గత 30 సంవత్సరాలుగా తన వెంట ఉంటూ తన కోసం జీవితాన్ని అంకితం చేసినా కూడా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నందుకు నిర్మల జగ్గారెడ్డికి, సదాశివపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు . ఇప్పటినుండి వెల్టూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. వీరితోపాటు సదాశివపేట మండలం మాచిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ కె మోహన్, వెల్టూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చోటు,నాయకులు సురేష్,రాజు, మాచిరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఆంజనేయులు, సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, సదాశివపేట కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు చాట్ల సిద్దన్న, వెంకటాపురం సర్పంచ్ ఓగ్గు శ్రీనివాస్,నాయకులు ప్రభు, బింబాదర్ చారి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కురుమ సంఘం మండల అధ్యక్షుడిగా తాటిపల్లి మల్లేశం



**మునిపల్లి, జనవరి 04 (జనం సాక్షి)**
సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండల కురుమ సంఘం అధ్యక్షుడిగా మండలంలోని తాటిపల్లి గ్రామానికి చెందిన మల్లేశం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మనిపల్లి మండలంలోని తాటిపల్లి గ్రామంలో జిల్లా కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పైతర సాయికుమార్, కురుమ సంఘం సీనియర్ నాయకులు మంతూర్ శశికుమార్, చిట్కుల వెంకటేశం,బండారి పాండు ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు. కురుమ సంఘం మండల అధ్యక్షులుగా తాటిపల్లి మల్లేశం, వర్కింగ్ ప్రెసిడెంట్, చిటుకుల సుధాకర్, ఉపాధ్యక్షులుగా, హైదలాపురం బక్కన్న ప్రధాన కార్యదర్శిగా, లింగంపల్లి సుధాకర్ సహాయ కార్యదర్శిగా ,మేతరి యాదయ్య కోశాధికారిగా మన్సాన్పల్లి నర్సింహులు, సలహాదారులుగా మేల సంఘం శ్రీనివాస్, ఎన్నుకోవడం జరిగింది. యువత విభాగం కురుమ సంఘం కమిటీ అధ్యక్షులుగా గొర్రె గట్టు విట్టల్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాలకృష్ణ, ఉపాధ్యక్షులుగా గొల్ల వీరేశం, కార్యదర్శిగా బుర్ర శివకుమార్, సహాయ కార్యదర్శిగా గొల్ల మధు కోశాధికారిగా సలహాదారుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పెద్దలోడి సర్పంచ్ అనుమంతు రాజు,కల్లపల్లి సర్పంచ్ గొల్ల నరసమ్మ ,దండు బక్కన్న, గొల్ల చంద్రన్న, కక్కిరాడ విట్టల్, బుర్ర సురేష్, హనుమంత్ ప్రహ్లాదు, పోచారం అంజయ్య, బేలూరు యాదయ్య పాల్గొన్నారు.





## కాషాయ దళంలోకి సాహితీ హాస్పిటల్ అధినేత రాము గురు స్వామి

**సంగారెడ్డి, జనవరి 04 (జనం సాక్షి)**
సంగారెడ్డి పట్టణానికి చెందిన సాహితీ హాస్పిటల్ అధినేత రాము గురు స్వామి బీజేపీలో చేరారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి సమక్షంలో కాషాయ కండువా కప్పుకొని భారతీయ జనతా పార్టీలో అధికారికంగా చేరారు. ఈ సందర్భ ంగా రాము గురు స్వామి మాట్లాడుతూ... దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న సంక్షమ, అభివృద్ధి పనులు రాష్ట్ర ప్రజలను ఆకట్టు కుంటున్నాయని అన్నారు. భారతీయ జనతా పార్టీ బలోపాతానికి నాయకులతో కలిసి కృషి చేస్తానని తెలిపారు. త్వరలో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సంగారెడ్డి మున్సిపాలిటీలో మెజార్టీ కౌన్సిలర్ స్థానాలతోపాటు చైర్మన్ పీఠాన్ని బీజేపీ దక్కించుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.బీజేపీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా నిలుస్తానని ఈ సందర్భంగా తెలిపారు. నియోజకవర్గ ఇన్చార్జి రాజేశ్వరరావు దేశ్ పాండే, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, పోచారం రాములు, ముత్తిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, నర్సింగరావు, పవన్ ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు కసినివాసు, దోమల విజయకుమార్, మందుల నాగరాజ్, క్రాంతి, అజయ్, శ్రీనివాసరెడ్డి, కంది శివ కుమార్, విట్టల్ దాస్, ప్రభాకర్, శ్రీధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.1200 కోట్లతో స్మార్ట్ సిటీ

జహీరాబాద్ – బీదర్ రోడ్లను జాతీయ రహదారులుగా రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, న్యాల్ కల్ మండలంలో రోడ్ల అభివృద్ధి ఊహించని విధంగా జరుగును ఉన్నాయని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, జహీరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చంద్రశేఖర్ లు అన్నారు. ఆదివారం న్యాల్ కల్ మండలంలోని ముంగి గ్రామ శివారులో గల ఓ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ‹కాంగ్రెస్ సర్పంచులకు సన్మాన సభ‹ కార్యక్రమానికి హాజరయ్యారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించిన సర్పంచులు, ఉప సర్పంచులకు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన పార్టీ శ్రేణులు సమావేశానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ షెట్కార్, డాక్టర్ చంద్రశేఖర్ లు మాట్లాడుతూ.. అప్పట్లో నారాయణఖేడ్ నియోజకవర్గం, ప్రస్తుతం జహీరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ బలపరిచిన ఎమ్మెల్యే విజయకేతనంలో న్యాల్ కల్ మండలం ఎంతో కీలకమన్నారు. 26 సర్పంచులు గెలుపొంది మండలం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటని మరో




మారు రుజువు చేశారన్నారు. స్వర్గీయ రాజీవ్ గాంధీ చొరవతోనే ప్రస్తుతం కేంద్రం నుండి నేరుగా గ్రామ పంచాయతీలకు నిధులు సమకూరుతున్నాయని స్పష్టం చేశారు. చిన్నపాటి పల్లె గ్రామానికి రూ:5 లక్షలు, పెద్ద గ్రామానికి రూ:10 లక్షలు మంజూరు చేయనున్నట్లు ఈపాటికే సీఎం ప్రకటించడం జరిగిందన్నారు. త్వరలోనే గ్రామ పంచాయతీకి మూడు సంవత్సరాలుగా కేంద్రం నుండి రానున్న ఆర్థిక సంఘం నిధులు గ్రామ పంచాయతీల్లో జమ కానుందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కే.భాస్కర్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్, కేతకీ సంగమేశ్వర ఆలయ చైర్మన్ శేఖర్ పాటిల్, పార్టీ నేతలు ఉజ్వల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సిద్దిలింగయ్య స్వామి, శ్రీనివాస్ రెడ్డి, స్వామి దాస్, ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు, శ్రేణులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం



**చారకొండ,జనవరి 04 (జనం సాక్షి)**
మండలంలోని చంద్రాయన్ పల్లి గ్రామానికి చెందిన కందుకూరి వెంకటయ్య ఇటీవల మరణించటంతో విషయం తెలుసుకున్న టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు ఎర్ర చిన్నయ్య వారి కుటుంబాన్ని పారమర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు.వారి కుమారులు మధు.ప్రసాద్ లకు మనోధైర్యాన్ని కల్పించారు.